సాక్షి 24|7

జనగామ

బుధవారం 3-1-2018

జనగామ మునిసిపాలిటీ కార్యాలయం



జై జనగామ

ఓడీఎఫ్‌లో చోటుదక్కించుకున్న మునిసిపాలిటీ

- కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో స్థానం
- మూడేళ్లలో 2,225 మరుగుదొడ్ల నిర్మాణం
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

సాక్షి, జనగామ: జనగామ మునిసిపాలిటీ అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత ప్రాంతాల(ఓడీఎఫ్) జాబితాలో చోటు దక్కించుకుంది. రాష్ట్రంలోని రెండు గ్రేటర్‌సిటీలతోపాటు పలు మునిసిపాలిటీలు, నగర పంచాయతీలకు స్థానం కల్పించగా.. అందులో జనగామ ఉండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జనగామ మునిసిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ పరిధిలో 57,335

- మిగతా 2లో▶

డ్రెస్‌కోడ్‌పై ఉన్న లోగోను సీఐ శ్రీనివాస్‌కు చూపిస్తున్న శానిటేషన్ కార్మికులు



రభస

వివాదాలకు కేంద్రంగా మారిన 'ఎంసీహెచ్'

- మొన్న డీఎంహెచ్‌ఓ, సూపరింటెండెంట్ నడుమ అంతరం
- నేడు శానిటేషన్ వర్కర్ల దుస్తుల పంపిణీలో రచ్చ
- ఆస్పత్రిలో ఇప్పటికీ ప్రారంభం కాని వైద్య సేవలు
- పట్టింపులేని ఉన్నతాధికారులు

> ఎంసీహెచ్‌లో వైద్యుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేసే సమయంలో డీఎంహెచ్‌ఓ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ మధ్య సమన్వయ లోపం కనిపించింది.

జనగామ: నిరుపేద మహిళలకు మెరుగైన వైద్య సేవలందించి ఆపద సమయంలో వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ ఆస్పత్రి (ఎంసీహెచ్) వివాదాలకు కేరాఫ్‌గా మారింది. మొన్న డీఎంహెచ్‌ఓ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నడుమ గొడవ.. నేడు శానిటేషన్ వర్కర్ల దుస్తుల పంపిణీపై జరిగిన రభసతో.. ఆస్పత్రి ప్రతిష్టకు భంగం వాటిల్లుతోంది. దవాఖానాను ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా.. నేటికీ అక్కడ వైద్యసేవలు అందుబాటులోకి రాకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

అధికారుల నడుమ వార్..

జనగామ జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 20 కోట్లతో మాతాశిశు సంరక్షణ ఆస్పత్రి(ఎంసీహెచ్)ను నిర్మించారు. సుమారు 7 ఎకరాల విశాలమైన స్థలంలో, బహుళ అంతస్తులతో దవాఖానాను ఆధునాతన టెక్నాలజీతో కట్టారు.

దీనిని నెలరోజుల క్రితం లాంఛనంగా ప్రారంభించారు. అయితే ఆస్పత్రిలో వైద్యుల నియామకం కోసం నోటిఫికేషన్ ఇచ్చే సమయంలో గతంలో డీఎంహెచ్‌ఓ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ మధ్య

- మిగతా 2లో▶

స్థానచలనం..

- జనగామ, జయశంకర్, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు బదిలీ
- పెద్దపల్లికి శ్రీదేవసేన.. ఇతర పోస్టుల్లోకి మురళి, ప్రీతిమీనా
- వీరి స్థానంలో ఇన్‌చార్జి కలెక్టర్లు
- జనగామకు అనితారామచంద్రన్..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



ఇన్‌చార్జి కలెక్టర్ అనితారామచంద్రన్

-2లో▶

నకిలీ.. నకిలీ..

- జనగామలో డూప్లికేట్ కరెన్సీ
- రూ. 500, రూ. 2వేల నోట్ల తయారీ
- ఆందోళనకు గురవుతున్న స్థానికులు

-జనగామ

-10లో▶

ఎలా చేద్దాం..

గ్రామ పంచాయతీ ఎన్నికలపై కసరత్తు

- జిల్లాకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాక
- నేటి నుంచి మూడు రోజులపాటు పర్యటన
- ఐదు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

సాక్షి ప్రతినిధి, వరంగల్: గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను బేరీజు వేసేందుకు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి మూడు రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆయన వరంగల్‌కు చేరుకోనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అందుబాటులో ఉన్న అధికారులతో ఆయన సమావేశం కానున్నారు. అనంతరం వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు, పోలీసులు, పంచాయతీ రాజ్ అధికారులతో వరుస సమావేశాలను నిర్వహించనున్నారు. జిల్లాల పునర్విభజనకు ముందు వరంగల్ జిల్లా పరిధిలో 960 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో మంగపేట మండలంలో ఉన్న 18 గ్రామపంచాయతీలు మినహా మిగిలిన పంచాయతీలకు 2013

- మిగతా 2లో▶

స్థానచలనం..

సాక్షి ప్రతినిధి, వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ముగ్గురు కలెక్టర్లు ఏకకాలంలో బదిలీ అయ్యారు. జనగామ కలెక్టర్ అల్లమరాజు శ్రీదేవసేన.. పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జయశంకర్ కలెక్టర్ ఆకునూరి మురళి స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టరుగా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతి మీనా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

నలుగురు ఇన్‌చార్జిలే..

జిల్లాల పునర్విభజన తర్వాత వరంగల్ జిల్లా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలుగా ఏర్పడింది. 15 రోజుల క్రితం రూరల్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కుమురం భీం జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా మహబూబాబాద్, జయశంకర్ జిల్లాల కలెక్టర్లను ఇతర పోస్టులకు బదిలీ చేయగా.. జనగామ కలెక్టర్ శ్రీదేవసేనను పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు. కాగా, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించలేదు. మూడు చోట్ల ఇతర జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జనగామ జిల్లా బాధ్యతలను యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యతలను మంచిర్యాల కలెక్టర్ కర్ణన్, మహబూబాబాద్ జిల్లా బాధ్యతలను ఖమ్మం కలెక్టర్ లోకేశ్ కుమార్‌కు అప్పగించారు. ఇప్పటికే వరంగల్ రూరల్ జిల్లా బాధ్యతలను వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలికి అప్పగించారు. దీంతో వరంగల్ అర్బన్‌ను మినహాయిస్తే మిగిలిన నాలుగు జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు బాధ్యులుగా ఉన్నారు.

కుదురుకునే లోపు..

కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత అరకొర సౌకర్యాల మధ్య జిల్లా పాలనను గాడిలో పెట్టడంలో ముగ్గురు కలెక్టర్లు ఎంతగానో శ్రమించారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్రమపద్ధతిలో ముందుకు తీసుకుపోయే క్రమంలో ఒకేసారి ముగ్గురు కలెక్టర్లు బదిలీ అయ్యారు. దీనికి తోడు కొత్త కలెక్టర్లను నియమించకపోవడంతో అభివృద్ధి పనులు మందగించే అవకాశం ఉంది. మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతర ఈనెల 31 నుంచి జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత కలెక్టర్ మురళి బదిలీ కావడం జాతర పనులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. జనగామ కలెక్టర్ అల్లమరాజు శ్రీదేవసేన డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. జిల్లా కేంద్రానికి సంబంధించి నూతన భవనాల స్థల సేకరణను సాధ్యమైనంత త్వరగా చేపట్టారు. ప్రొటోకాల్, బతుకమ్మ కుంట స్థలం విషయంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి, కలెక్టర్ శ్రీదేవసేనకు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫిర్యాదు మేరకు స్పీకర్ శాసన సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను శ్రీదేవసేనకు జారీ చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగానే శ్రీదేవసేన పెద్దపల్లికి బదిలీ అయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో పంపుహౌస్‌లు, బ్యారేజీలు పెద్దపల్లి జిల్లాలో ఉన్నాయి. వీటి భూసేకరణకు సంబంధించి అప్పటి కలెక్టర్ అలుగు వర్షిణి పనితీరుపై సంతృప్తి చెందని ప్రభుత్వం ఆమెను బదిలీ చేసింది. రెవెన్యూ వ్యవహారాల్లో పట్టు ఉందని పేరు తెచ్చుకున్న శ్రీదేవసేనను పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ చేశారు.

నిరక్షరాస్యుల్లో వెలుగులు నింపాలి

జనగామ: వయోజన విద్య నిరక్షరాస్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని సాక్షర భారత్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ జైల్‌సింగ్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏపీఓ పద్మావతి ఆధ్వర్యంలో సాక్షరభారత్ కోఆర్డినేటర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జైల్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధించే దిశగా జిల్లా, మండల, గ్రామ కోఆర్డినేటర్లు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని పెంబర్తి, వడ్లకొండ, చౌడారం వయోజన విద్యా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. చంద్రారెడ్డి, హేమాదేవి, సరిత, ప్రమీల, యాకూబ్ పాల్గొన్నారు.

గీతకార్మిక సంక్షేమానికి నిధులు కేటాయించాలి

జనగామ అర్బన్: కల్లు గీత కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాటూరి బాలరాజు కోరారు. జిల్లా కేంద్రంలోని మహంకాళి గుడి ఆవరణలో మంగళవారం నిర్వహించిన పట్టణ టీసీఎస్ సొసైటీ సమావేశానికి పాముకుంట్ల పెద్ద యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు ప్రభుత్వానికి చెల్లించే వృత్తిపన్ను రద్దు చేయడం ద్వారా తెలంగాణలో 5 లక్షల మంది వృత్తిదారులకు లాభం జరుగుతుందని తెలిపారు. ట్యాంకుబండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని కోరారు. రూ.100 కోట్లతో కల్లుగీత కార్మిక సంక్షేమ భవన్ నిర్మించాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గోపి, కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, రవికుమార్, వెంకటయ్య, నరేందర్, కుమార్, శంకర్, బూడిద నర్సయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజల చెంతకు ‘పొన్నాల’

- నేటి నుంచి గ్రామాల్లో పర్యటన
- కార్యాచరణ రూపొందించిన లక్ష్మయ్య
- 2019 ఎన్నికలే టార్గెట్..



సాక్షి, జనగామ: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించేందుకు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మండలాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. 2019లో జరిగే సాధారణ ఎన్నికలే టార్గెట్‌గా చేసుకుని పొన్నాల ఏడాది ముందు నుంచే పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో తొలిసారిగా మండలాల పర్యటనకు పొన్నాల లక్ష్మయ్య జనం చెంత కు చేరుతున్నారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో డిసెంబర్ 9న కార్యకర్తలతో సమావేశమై సమీక్షలు నిర్వహించారు. ఈ మేరకు జిల్లాలోని నర్మెట, తరిగొప్పుల మండలాల్లో బుధవారం పర్యటించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. గతంలోనే తాను మంత్రిగా ఉండి సాగునీటి అవసరాలను తీర్చడం కోసం నిర్మించిన నర్మెటలోని బొమ్మకూరు రిజర్వాయర్‌ను సందర్శించనున్నారు. అందులోని గోదావరి జలా లను సందర్శించి తర్వాత పార్టీ కార్యక్రమాల్లో పాల్గొం టారు. నర్మెట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీలు నిర్వహిస్తారు. కొండపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తారు. అక్కడే గ్రామాల వారీగా సమీక్షలు, కార్యకర్తల అభిప్రాయాలను స్వీకరిస్తారు. ఇప్పటికే మండలాల్లో పొన్నాల రాక కోసం కార్యకర్తలు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.

ఏడాది ముందు నుంచే పావులు..

2019 సాధారణ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. మండలాల వారీగా పొన్నాల లక్ష్మయ్య పర్యటన నేపథ్యంలో పార్టీలో కొత్త ఉత్సాహం మొదలైంది. వీటికి తోడు తటస్థులు, ఇతర పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. కొత్త సంవత్సరంలోనే కాంగ్రెస్‌లో వేగంగా జరుగుతు న్న పరిణామాలు, మండలాల పర్యటనలతో పొలిటికల్ హీట్ పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

జై ‘జనగామ’

▶మొదటిపేజీ తరువాయి

మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఆ సంఖ్య 1.12 లక్షలకు చేరింది. మునిసిపాలిటీ కింద 11,690 నివాస గృహాలు ఉన్నాయి. అయితే 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ‘స్వచ్ఛ భారత్ మిషన్’ కార్యక్రమాన్ని సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ అమలులో భాగంగా ప్రతి ఇంటికి మరుగు దొడ్డి ఉండాలనే ఆలోచనతో ముందుకుసాగాయి. ఇందులో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాయి. దీంతో జనగామను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

2,225 మరుగుదొడ్ల గుర్తింపు..

జనగామ మునిపాలిటీలో 2014–2017 మధ్య కాలంలో 2,225 మరుగుదొడ్లను నిర్మించేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా అన్ని శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ మేరకు మూడేళ్ల పాటు పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్లను కట్టించడంలో విజయవంతమయ్యారు. మునిసిపాలిటీ పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడంతో 2017 ఆగస్టు 27న ఓడీఎఫ్ పట్టణంగా ప్రకటించారు. ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓడీఎఫ్‌గా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలతో ఓడీఎఫ్‌పై తనిఖీలను చేపట్టింది. అనంతరం మంగళవారం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓడీఎఫ్ సాధించిన కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల జాబితాను వెల్లడించింది. రాష్ట్రం నుంచి గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, బెల్లంపల్లి, మంచిర్యాల, మిర్యాలగూడ, సదాశివపేటతోపాటుగా జనగామ మునిసిపాలిటీకి చోటు కల్పించారు. కేంద్రం ప్రకటించిన జాబితాలో జనగామకు స్థానం లభించడంపై పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఓడీఎఫ్ పట్టణంగా మారడంతో అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదలు వస్తాయని అధికారులు, పట్టణవాసులు ఆశిస్తున్నారు.



నూతనంగా నిర్మించిన టాయిలెట్ వద్ద మహిళ

ఆనందంగా ఉంది..



ఓడీఎఫ్ పట్టణాల జాబితాలో జనగామ మునిసిపాలిటీకి చోటుదక్కడం చాలా ఆనందంగా ఉంది. ఓడీఎఫ్ పట్టణాల కోసం మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. కౌన్సిలర్లు, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఘనతను సాధించాం. కేంద్రం ప్రకటించిన జాబితాలో జనగామ పేరు ఉండడం సంతోషాన్ని కలిగించింది.

-గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్

అందరి కృషి ఫలించింది..



అందరి కృషితోనే జనగామను ఓడీఎఫ్ పట్టణంగా తీర్చిదిద్దాం. తొలుత మెప్మా, డ్వాక్రా సంఘాల సభ్యులతో 28 వార్డుల్లో ఇంటింటి సర్వే చేయిం చాం. టాయిలెట్లు లేని గృహాలను గుర్తించి మంజూరు ఇచ్చాం. ఒక్కో టాయిలెట్ నిర్మాణానికి రూ.12వేల చొప్పున చెల్లించాం. ఏడు ఓడీఎఫ్ పట్టణాల్లో జనగామ మునిసిపాలిటీకి చోటు దక్కడం ఆనందంగా ఉంది.

-ఈశ్వరయ్య, కమిషనర్

రభస

▶మొదటిపేజీ తరువాయి

సమన్వయ లోపం కనిపించింది. వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి వచ్చే ఎంసీహెచ్ నిర్వహణపై డీఎంహెచ్‌ఓకు ఎలాంటి సంబంధం లేదని గతంలో పనిచేసిన సూపరింటెండెంట్ సంజీవయ్య బహిరంగంగా విమర్శించారు. దీంతో వైద్యుల నియామకం కోసం పోటా పోటీగా ఇద్దరు ప్రకటనలు జారీచేశారు. కాగా, ఎంసీహెచ్ సిబ్బంది నియామకంలో ‘మామూళ్లు’ బాగా ప నిచేశాయని అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం జరిగింది.

శానిటేషన్ వర్కర్ల దుస్తులపై వివాదం..

చంపక్‌హిల్స్‌లో 150 పడకలతో నిర్మించిన ఎంసీహెచ్ ఆస్పత్రి శానిటేషన్ నిర్వహణ బాధ్యతలను వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి అప్పగించారు. ఈ మేరకు పేషెంట్ కేర్, స్వీపర్, సెక్యూరిటీ విభాగంలో పనిచేసేందుకు 45 మంది కార్మికులను ఇటీవల తీసుకున్నారు. రెండు రోజుల క్రితం 35 కార్మికులకు డ్రెస్‌కోడ్‌లో భాగంగా దుస్తులు పంపిణీ చేశారు. అయితే దుస్తులను అందించిన కాంట్రాక్టర్ మంగళవారం కార్మికులను పిలిపించుకుని ‘లోగో’ మార్చాలంటూ వాటిని తిరిగి తీసుకున్నారు. ఆస్పత్రిలో సేవలు ప్రారంభించే సమయంలో మిమ్మల్ని పిలిచి దుస్తులు అందజేస్తామన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన..

కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ కార్మికులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంజుల, సంధ్య, ఝాన్సీ, అనురాధ, తదితరులు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రీవెన్స్‌సెల్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాతనే ఎంసీహెచ్‌లో తమను రిక్రూట్‌మెంట్ చేసుకున్నారని, ఎవరికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. కార్మికులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న కలెక్టర్ శ్రీదేవసేనను విలేకరులు వివరణ కోరగా.. ‘‘వారిని ఎవరు విధుల్లోకి తీసుకున్నారో వారినే అడగమనండి.. నా వద్దకు ఎందుకు అంటూ’’ వెళ్లిపోయారు. దీనిపై కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆస్పత్రిలో సేవలు ప్రారంభించిన తర్వాత వారిని పిలుస్తామని, అందుకే దుస్తులను తీసుకున్నామన్నారు.

ఎలా చేద్దాం..

▶మొదటిపేజీ తరువాయి

జూలై 24న ఎన్నికలు జరిగాయి. ఇందులో గెలుపొందిన అభ్యర్థులు ఆగస్టు ఒకటిన ప్రమాణస్వీకారం చేశారు. వీరి పదవీ కాలం 2018 జూలైతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు పంచాయతీల్లో పాలకమండలి లేకపోయినా.. ప్రత్యేక అధికారులతో ఏడాదిన్నర పాటు పరిపాలన సాగించారు. దీంతో పంచాయతీ రాజ్ చట్టాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచుతామని సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయమని, గడువులోపే నిర్వహిస్తామన్నారు. కీలకమైన సర్పంచ్ ఎన్నికను పరోక్ష పద్ధతిలో నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ వేగం పెంచింది. నాలుగైదు నెలల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, ప్రభుత్వ వనరుల వివరాలపై కచ్చితమైన సమాచారం సేకరిస్తోంది. మరోవైపు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఐదు వందల జనాభా దాటిన గ్రామాలను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 304 తండాలు.. గ్రామపంచాయతీ హోదా పొందేందుకు అర్హత ఉన్నట్లు తెలుస్తోంది.

అమానుషం..

ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం రక్త సంబంధాన్ని మరిచారు. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలో కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని దారుణంగా హత్య చేయగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం పెద్దాపురంలో కష్టాల్లో చెల్లికి అండగా నిలవాల్సిన అన్నే ఆమెను అడవిలో సజీవ దహనం చేశాడు. మంగళవారం వెలుగు చూసిన ఈ ఘటనలు ఆయా ప్రాంతాల్లో విషాదం నింపాయి.

ఆస్తి కోసం ఘాతుకం

- రక్తసంబంధాన్ని మరిచి కిరాతకం
- కాజీపేటలో కుమారుల చేతిలో వృద్ధ దంపతుల దారుణ హత్య
- వెంకటాపురం మండలం పెద్దాపురంలో తోబట్టువు చేతిలో చెల్లెలి సజీవ దహనం
- మృతురాలు తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు



దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్, గ్రామస్తులు (కింద కూర్చొని ఉన్న వ్యక్తి నిందితుడు ఎల్లయ్య)

కిరాతకంగా చంపి.. ఆపై దహనం చేసి..

వెంకటాపురం(ఎం):

చీపురు పుల్లల సేకరణకు వెళ్లిన ఓ మహిళ కానరాని లోకాలకు చేరింది. భూతగాదాల నేపథ్యంలో ప్రత్యర్థులు ఆమెపై దాడి చేసి, హత్యకు పాల్పడ్డారు. అనంతరం అడవిలోనే కాల్చి బూడిద చేశారు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం(ఎం) మండలంలోని పెద్దాపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

గ్రామస్తులు, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. పెద్దాపురం గ్రామానికి చెందిన ఏదుల సారక్క (38)కు గతంలో వివాహం కాగా భర్తకు దూరంగా ఉంటోంది. ప్రస్తుతం తెలంగాణ జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తోంది. రెండేళ్లుగా ఆమె అన్న ఎల్లయ్యతో భూమి విషయంలో వివాదం నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె 2017, డిసెంబర్ 30న ఇదే గ్రామానికి చెందిన మచ్చల మల్లమ్మతో కలిసి చీపురు పుల్లలను సేకరించేందుకు ఎర్ర చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. తిరిగి ఇద్దరు కలిసి ఇంటికి తిరిగొస్తుండగా ఎర్రచెరువు సమీపంలో ఆమె అన్న ఎల్లయ్యతోపాటు అతడి కుమారుడు స్వామి అడ్డగించి సారక్కపై కర్రలతో దాడి చేశారు. మల్లమ్మను హెచ్చరించి వదిలేయడంతో భయంతో ఇంటికి చేరుకుంది. అనంతరం స్పృహ కోల్పోయిన సారక్కను వారు ఎడ్లబండ్లపై గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అక్కడ కట్టెలు పేర్చి సజీవ దహనం చేశారు.



ఏదుల సారక్క(ఫైల్)

శనివారం అదృశ్యమైన సారక్క కోసం ఆమె సోదరి లక్ష్మి ఆరా తీయగా మల్లమ్మ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో సోమవారం వరకు వేచి చూసిన ఆమె మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో వెంకటాపురం పోలీసులు రంగంలోకి దిగి గ్రామస్తుల సహకారంతో మలమ్మను, నిందితుడిగా భావిస్తున్న ఎల్లయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా జరిగిన విషయం వెలడించినట్లు తెలిసింది. అనంతరం ఎర్రచెరువు మీదుగా సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి పోలీసులను తీసుకెళ్లి సారక్కను దహనం చేసిన స్థలాన్ని ఎల్లయ్య చూపించినట్లు గ్రామస్తులు తెలిపారు. తన కుమారుడితో కలిసి సారక్కను హత్య చేసినట్లు ఎల్లయ్య పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. ఈ విషయమై వెంకటాపురం ఎస్సై పోగుల శ్రీకాంత్‌ను వివరణ కోరగా సారక్క బంధువు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశామన్నారు. మంగళవారం విచారణ చేపట్టగా పెద్దాపురం అటవీ ప్రాంతంలో సారక్కను చంపి కాల్చివేసినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. అయితే నిందితుల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందన్నారు.

విషాదం మిగిల్చిన వేడుకలు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



వివరాలు సేకరిస్తున్న ఇన్‌స్పెక్టర్ సంతోష్

కాజీపేట అర్బన్: నూతన సంవత్సర వేడుకలు విషాదాన్ని మిగిల్చాయి. ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారానికి చెందిన బానావత్ నందు–పద్మ దంపతులు పదిహేను సంవత్సరాల క్రితం కూలి పనుల నిమిత్తం కడిపికొండకు వలస వచ్చారు. వీరికి ఇద్దరు కుమారులు సంపత్, నరేష్ ఉన్నారు. పెద్ద కుమారుడు, సంపత్, నందు దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న కుమారుడు నరేష్(18) కడిపికొండలోని ఓ బార్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు స్నేహితులు, బంధువులతో కలిసి ఇంటి నుంచి నరేష్ బయటకు వెళ్లాడు. కడిపికొండ, రాంపూర్‌లో మద్యం సేవించి సోమవారం రాత్రి కడిపికొండ శివారులోని శివాలయం వద్ద పడిపోయాడు. మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన వ్యక్తి మార్నింగ్ వాక్ వెళ్తున్న క్రమంలో నరేష్‌ను గమనించి 100కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అధికంగా మద్యం సేవించి నరేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

మాటు వేసి.. మట్టుబెట్టి

కాజీపేట: ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం పేగుబంధాన్ని మరిచారు. చనిపోతే తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి రక్షిస్తారనుకున్న కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని హత్య చేశారు. ఈ సంఘటన వరంగల్ నగరంలోని కాజీపేట పరిధిలోని సోమిడి శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతుల బంధువుల కథనం ప్రకారం.. సోమిడి శివారులో నివాసముంటున్న సుంచు ఎల్లయ్య(72), ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. గతంలో ఎల్లయ్య రైల్వేలో ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందాడు. 12 ఏళ్ల క్రితం భార్య ఎల్లమ్మ మృతి చెందడంతో హసన్‌పర్తికి చెందిన పూలమ్మ(60)ను రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కుమారులు ముగ్గురు తరచూ ఎల్లయ్యతో ఆస్తి, పింఛన్ డబ్బుల కోసం గొడవపడుతుడేవారు. దీంతో అతడు సోమిడి శివారులో వేరొక ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్నాడు. ఈ క్రమంలోనే సోమిడిలో ఎకరం భూమిని ఎలయ్య ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి డెవలప్‌మెంట్ కోసం ఇచ్చాడు. భూమి అమ్మగా వచ్చిన డబ్బుల్లో ముగ్గురు కుమారులకు వాటా ఇవ్వడంతోపాటు తండ్రి వాటా తీసుకున్నాడు. పింఛన్ డబ్బులు తమకు ఇవ్వకపోవడమేగాక భూమి డబ్బుల్లో కూడా వాటా తీసుకోవడంతో కోపం పెంచుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున వృద్ధ దంపతుల ఇంటి ఆవరణలో మాటు వేసి, పూలమ్మ బయటికి రాగానే గొడ్డళ్లు, కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆ తర్వాత ఇంట్లో నిద్రిస్తున్న ఎల్లయ్యను హత్య చేశారు. ఉదయం పాలు పోయడం కోసం వచ్చిన మహిళ ఆరుబయట రక్తపు మడుగులో పడి ఉన్న పూలమ్మను చూడడంతో ఘటన వెలుగు చూసింది.



పూలమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



ఎల్లయ్య మృతదేహం

పథకం ప్రకారమే హత్య ?

మంగళవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూమ్‌కు వెళ్లడానికి బయటకు వచ్చిన పూలమ్మపై నిందితులు ఒక్కసారిగా మారణాయుధాలతో దాడి చేసి హతమార్చినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతే బెడ్‌రూంలో నిద్రిస్తున్న ఎల్లయ్యపై ఒక్కసారిగా దాడి చేసి కత్తులు, గొడ్డలితో నరికి చంపినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఎల్లయ్య మృతదేహంపై దాదాపు 30కిపైగా కత్తిపోట్లు జల్లెడ పట్టినట్లుగా ఉన్నాయని బంధువులు తెలిపారు.

హత్య అనంతరం శివాలయంలో పూజలు ?

వృద్ధ దంపతులను హత్య చేసిన తర్వాత ఓ నిందితుడు కాజీపేటలోని శివాలయానికి వెళ్లి పూజలు చేసి వచ్చినట్లు తెలిసింది. ఏమి తెలియనట్లుగానే మృతదేహాల ముందుకు వచ్చి బోరున విలపించారు. తీరా వారే నిందితులని పోలీసులు గుర్తించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. నిందితుల ఇళ్లలో దుస్తులు పిండి ఉండడంతోపాటు దారి పొడవునా రక్తపు మరకలను అధికారులు గుర్తించారు. ఆస్తి కోసమే కుటుంబ సభ్యులు ఇద్దరిని హత్య చేశారని మృతురాలు పూలమ్మ తరపు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో ఉందని, త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు తెలిపారు.

నిందితుల జాడ చూపిన డాగ్‌స్క్వాడ్



అనుమానితుల ఇళ్లలోకి వెళ్లిన జాగిలాలు

సమాచారం అందుకున్న డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, ఏసీపీ సత్యనారాయణ, సీఐ అజయ్ క్లూస్ టీంతోపాటు జాగిలాలతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. జాగిలాలు మృతదేహాలను వాసన చూశాక నేరుగా హతుడి కుమారుల ఇళ్లతోపాటు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆగిపోయాయి. పోలీసులు వెంటనే అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించినట్లు తెలిసింది.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు–	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
ఎంటీయూ1001 రకం	1550	1350
వ్యాపారస్తులు(పాతవి)	1238	1028
పల్లికాయ	4790	4300
కందులు	4016	4016
పెసర్లు	4890	4890
మినుములు	4220	4021
అలుచందలు(నల్లవి)	4949	4949
శనిగలు	4911	4911
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5030	4650
మిర్చి(క్వింటాల్)		
తేజ	8400	5000
తాలు	3000	1500

పాడి-పంట

మామిడిలో సస్యరక్షణ చర్యలు

- మొగ్గదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- చీడపీడల యాజమాన్యం



తొర్రూరు ఉద్యానశాఖ అధికారి, రాకేష్



మామిడితోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి

చెన్నారావుపేట(నర్సంపేట): మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు పాటిస్తే ఆశించిన మేరకు పూత, కాత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం మామిడి మొగ్గ దశలో ఉంది. ఈ స్థితిలో మామిడిలో అధికంగా సస్యరక్షణ చర్యలు పాటించాలి. పూత, కాత నిలిచేలా యాజమాన్య పద్ధతులను పాటించాలి. డ్రిప్ ఇరిగేషన్ వినియోగించడం ద్వారా తగిన స్థాయిలో నీరు చెట్లకు చేరి అధిక, నాణ్యమైన దిగుబడి వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుత తరుణంలో మామిడి తోటల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తొర్రూరు ఉద్యానశాఖ అధికారి రాకేష్ పలు సూచనలు చేశారు.

తెగుళ్ల నివారణ..

ప్రస్తుతం మొగ్గ దశలో ఉన్న తోటల్లో క్లోరిపైరిపాస్, నీటిలో కరిగే గంధకం మూడు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. దీంతో తేనె మంచు పురుగు, బూడిద తెగులు రాకుండా నివారణ చేసుకోవచ్చు. మొగ్గ తొందరగా విచ్చుకోవడానికి పూత కాడ పొడవునా పెరగడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొగ్గ త్వరగా పగిలి పూత వచ్చే అవకాశం ఉంటుంది. జూన్, జూలై మాసాలలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఎరువులు వేయలేక పోయిన వారు, పిందెదశలో అరకిలో యూరియా, అరకిలో పొటాష్ ఎరువులను వేసుకోవాలి. నీటి వసతి లేని వారు పింద దశలో ఒక శాతం యూరియా ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. పూత ఆలస్యమైన తోటల్లో కాయ పెరుగుదల దశలో తప్పని సరిగా డ్రిప్ ద్వారా నీరు పెట్టుకోవాలి. సాగునీటి సౌకర్యంలేని వర్షాధారపు తోటల్లో పెరుగుతున్న పిందలు, కాయలపై ఒకశాతం యూరియా(10 గ్రాములు లీటరు నీటికి) పిచికారీ చేయాలి.

యాజమాన్య పద్ధతులు..

పూత దశలో బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా బెల్టాన్ 1 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పూత ఆలస్యంగా వచ్చినప్పుడు కాయ పెరుగుదల దశలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి పొడి



పూతతో మామిడిచెట్టు

వాతావరణం ఎక్కువగా ఉంటుంది.

రసంపీల్చే తామర, నల్లి పురుగులు ఎక్కువగా ఆశించి నష్టపరిచే అవకాశముంది. తేనె మంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా స్పైనోసోడ్(ట్రేసర్) 0.3 మి.లీ లేదా థయోమిక్సమ్(అక్టర) 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నల్లి నివారణకు లీటరు నీటికి డైకోఫాల్ 2.5 మి.లీ లేదా1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆరుతడి పంటలపై రైతుల మక్కువ

మొక్కజొన్న, మినుములు, వేరుశనగ పంటల సాగు

రాయపర్తి(పాలకుర్తి): ఖరీఫ్‌లో వచ్చిన లోటును రబీలో పూడ్చుకుందామని రైతులు ఆరుతడి పంటలపై మక్కువ చూపుతున్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి పంట తొలగించి దాని స్థానంలో మొక్కజొన్న, మినుములు, వేరుశనగ పంటలను సాగు చేస్తున్నారు. గతంలో ఖరీఫ్ సీజన్‌లో వేసిన పత్తిపంటను రబీలోను కొనసాగించేవారు. కానీ ఈసారి అకాల వర్షాలు, గులాబీపురుగు తదితర చీడపీడల వల్ల కనీసం ఎకరాకు 4 క్వింటాల పత్తి దిగుబడి రాలేదు. దీంతో పెట్టిన పెట్టుబడిలు రాక రైతులు అప్పుల ఊబీలో కూరుకుపోయారు. దీంతో విసుగెత్తి న రైతులు ఉన్న కొద్దిపాటి నీటిని సద్వినియోగం చేసుకుని ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధికలాభాలు పొందవచ్చనే ఆలోచనకు తోడు విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందించడంతో రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పంటలు ఏపుగా పెరిగాయి.



మొక్కజొన్న పంటలో గుంటుక తోలుతున్న రైతు

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.1°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

హలో సాక్షి..

జనగామ : 9705346396,
జనగామ అర్బన్ : 9912230123
బచ్చన్నపేట : 9640758724,
నర్మెట : 9441304499,
తరిగొప్పుల : 9553862984,

సాక్షి జనగామ
బుధవారం | జనవరి | 3 | 2018

‘ఫసల్ బీమా’పై అనాసక్తి

- ప్రీమియం చెల్లించని రైతులు
- ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు ఉండవని నమ్మకం

తరిగొప్పుల: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో వివిధ రకాల పథకాలు, నష్టపరిహారం అందజేయడానికి చాలా వరకు కృషి చేస్తున్నాయి. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు కూడా కొంత మేర పరిహారం ఇచ్చి ఆదుకుంటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం జరిగితే పంటసాగు చేసిన రైతులు నష్టపోకుండా ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంపై రైతులు ఆసక్తి చూపడం లేదు. రబీ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా కొద్ది మంది రైతులు నమోదు చేసుకోవడం ఇందుకు నిదర్శనం.

వేల ఎకరాలు సాగు

మండలంలో మొత్తం 18 వేల ఎకరాల సాగు భూమి ఉంది. రబీలో 600 ఎకరాల వరి సాగు చేయడానికి పొలాలు సిద్ధం చేశారు. ఇప్పటి వరకు 300 ఎకరాలు నాట్లు వేయగా, 300 ఎకరాలు నాటు వేయాల్సి ఉంది.



నాటు వేస్తున్న కూలీలు

550 ఎకరాల్లో మొక్కజొన్న, 60 ఎకరాల్లో వేరుశనగ పంట సాగుచేశారు. ఇప్పటి వరకు అతి తక్కువ మంది రైతులు ఫసల్ బీమా నమోదు చేసుకున్నారు. రైతులు బీమా చేయించుకోవాలని అధికారులు సదస్సులు ఏర్పాటు చేసి చెప్పినా ఇప్పటి వరకు కేవలం 100 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకోవడం విశేషం.

ప్రీమియం వరికి ఎకరాకు రూ.29 వేలు

ప్రమాదవశాత్తు పంట నష్టం వాటిల్లితే వరికి ఎకరానికి రూ.29 వేలు, మొక్కజొన్నకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం అందుతుందని అధికారులు పలు సమావేశాల్లో చెప్పినా రైతులు పంట నష్టం జరుగదని దీమాతో ప్రీమియం చెల్లించడంలో ఆసక్తి కనబరచడం లేదు.

ఆసక్తి చూపడం లేదు



ప్రధానమంత్రి ఫసల్ బీమాపై మండలంలోని అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించి అవగాహన కల్పించాం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించడం లేదన్నందున రైతులు ప్రీమియం చెల్లించడంలో ఆసక్తి చూపడం లేదు. – శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ

పనులు ఉన్నందునే చెల్లించడం లేదు



నేషనల్ బ్యాంకులో మాత్రమే ప్రీమియం చెల్లించాలని సూచించారు. అందుబాటులో బ్యాంకు లేనందున, అదే సమయంలో నాటు వేసే పనులు ఉన్నందున సమయం దొరకక ప్రీమియం చెల్లించలేదు. – చిక్కొండ పోషయ్య, రైతు

రోడ్డుపై డ్రెయినేజీ నీరు



జనగామ అర్బన్: జనగామ– హైదరాబాద్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఇందిరమ్మ కాలనీలో సరైన మౌలిక వసతులు లేక డ్రెయినేజీ నీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. దీంతో కాలనీలో దుర్గంధం ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9705346396

న్యూస్ బాక్స్

జనగామ ఓడీఎఫ్‌పై హర్షం



ప్రేమలతారెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న సభ్యులు

జనగామ: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఓడీఎఫ్ జాబితాలో జనగామ ఉండడం గర్వకారణమని మునిసిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. మంగళవారం మునిసిపల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం ఏడు పట్టణాలను ఓడీఎఫ్‌గా ప్రకటించగా అందులో జనగామకు చోటు దక్కిందన్నారు. ప్రజలతో అధికారులు, కౌన్సిల్ సభ్యులు అకుంఠిత దీక్షతో పని చేశారన్నారు. సమావేశంలో కమిషనర్ ఈశ్వరయ్య, వైస్ చైర్మన్ వెంకట్, ఫ్లోర్ లీడర్లు ఎండీ.అన్వర్, జనార్ధన్‌రెడ్డి, సుగుణ, అనురాధ, సభ్యులు ఉపేందర్, మేడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, పెద్ద మల్లమ్మ, ఎజాజ్, యాదమ్మ, డీఈ రవికిరణ్, మేనేజర్ రమాదేవి, ఎస్సై భిక్షపతి ఉన్నారు. అంతకు ముందు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వీట్లు పంపిణీ చేశారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

జనగామ: మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకొనిపోయిన సమస్యలను పరిష్కరించాలని టీమాస్ జిల్లా చైర్మన్ ఆకుల వేణుగోపాల్‌రావు అన్నారు. మండలంలోని పసరమడ్లను టీమాస్ ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు మూడు వేల మంది జనాభా ఉన్నా సరైన డ్రెయినేజీ లేదని, అర్హులైన వారికి పెన్షన్ రావడంలేదన్నారు. సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పట్టాపాస్ పుస్తకాలను ఇవ్వాలని భూరికార్డుల ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం హడహుడి చేస్తుందే తప్ప సమస్యలకు పరిష్కారం లభించడంలేదన్నారు. ఆయన వెంట టీమాస్ నాయకులు రాజు, కనకారెడ్డి, నరేందర్, ఉపేందర్, శంకర్, బాలయ్య, యాదమ్మ, మల్లేషం, బి. కృష్ణమూర్తి, ప్రసాద్, ప్రభాకర్, పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది

జనగామ: వ్యవసాయానికి 24 గంటలు అందించేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెచ్చిట్టి వేణుగోపాల్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌పీడీఎల్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా అందిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 80 వేల పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ నాయకులు ఎం.సురేందర్‌రెడ్డి, నర్సింహాస్వామి, హనుమ, రవి, ప్రసాద్, డివిజన్ నాయకులు బి.నాగరాజు, సీహెచ్ శ్రీకాంత్, నవీన్‌కుమార్‌రెడ్డి, జానీ, మహేందర్, ప్రసాద్, ఈఆర్‌ఓ సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు పి.మురళి ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి ఆర్టీసీ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. మంజుల, ఆంజనేయులు, గంగాధర్, కన్వీనర్ హరిసింగ్, సునిత, సతీష్, రమేష్, సురేష్, లింగస్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

జనగామ అర్బన్: మండలంలోని అడవికేశ్వాపూర్ శివారు భాషానగర్ తండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీమాస్ మండల చైర్మన్ బానోతు ధర్మబిక్షం అన్నారు. టీమాస్ ఆధ్వర్యంలో మంగళవారం తండాను ఆయన సందర్శించి మాట్లాడుతూ గిరిజన చిన్నారులకు అందుబాటులో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడం దారుణమన్నారు. తండాలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. అరుణ్, రవి, మోహన్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వజ్ర బస్సులను ఆపాలి



జనగామ అర్బన్: జిల్లా కేంద్రంలో వజ్ర బస్సులను ఆపాలి. దీంతో వరంగల్, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. – పాము శ్రీనివాస్, జనగామ

కోతుల బెడదను నివారించాలి



జనగామ అర్బన్: పట్టణంలో కోతుల బెడదను నివారించాలి. చిన్నపిల్లలు, పాదచారులపై వెళ్తుండడంతో దాడులు చేయడంతో పాటు ఇంట్లోకి వచ్చి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. – ఐలయ్య, జనగామ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మొక్కల పెంపకాన్ని ప్రారంభించాలి

కమలాపూర్: అటవీ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పిన వన నర్సరీల్లో త్వరితగతిన మొక్కల పెంపకం ప్రారంభించాలని అటవీ శాఖ కన్జర్వేటర్ అక్బర్ సూచించారు. మండలంలోని ఉప్పల్‌లో నెలకొల్పిన వన నర్సరీని మంగళవారం ఆయన పరిశీలించారు. జూన్‌లో మొక్కలు పంపిణీ చేసేందుకు వీలుగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. డీఎఫ్‌ఓ అర్చన, ఎఫ్‌ఆర్‌ఓ మయూరి, ఎఫ్‌ఎస్‌ఓ బావుసింగ్, బీట్ ఆఫీసర్ వెంకన్న పాల్గొన్నారు.



వన నర్సరీని పరిశీలిస్తున్న అక్బర్

సీపీ బాట కమాండర్ లొంగుబాటు



వివరాలు వెల్లడిస్తున్న మానుకోట ఎస్పీ కోటిరెడ్డి, (సర్కిల్‌లో) లొంగిపోయిన ఎండీ.రషీద్

- అందులో మిగిలింది ఒక్కరే
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి బాట దళం 19 మంది సభ్యులతో ఏర్పాటు కాగా ప్రస్తుతం మోకాళ్ల సమ్మయ్య అలియాస్ నూతన్ ఒక్కడే మిగిలాడని మహబూబాబాద్ ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. మహబూబాబాద్ మండలం గడ్డిగూడెంకు చెందిన సీపీ బాట దళ నాయకుడు ఎండీ.రషీద్ అలియాస్ వేణు మంగళవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ సందర్భంగా మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ విలేకరులకు రషీద్ లొంగుబాటును చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేకులపల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది చనిపోయారని, షేర్ మధును పట్టుకున్నామని, మిగతా వారు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టుబడ్డారని, ఎండీ రషీద్ లొంగిపోయాడని తెలిపారు. రషీద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దచంద్రన్న వర్గం సాయుధ దళంలో మూడేళ్లు పనిచేశారన్నారు. 2014లో పార్టీ ఏపీలోని పశ్చిమగోదావారి జిల్లాలో దళాన్ని పంపి కార్యకలాపాలు నిర్వహించాలని చెప్పగా అతడు ఒక టాటా మ్యాజిక్ ఆటోలో 9 మంది సాయుధులతో వెళ్తుండగా పశ్చిమగోదావరి జిల్లాలోని బుట్టాయిగూడెం వద్ద పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దీంతో రషీద్ 3 నెలలు జైలులో ఉండి విడుదలై ఆటో నడుపుకుంటూ ఇంటి వద్దే ఉంటున్నాడని, గత ఏడాది జూలైలో ఏర్పాటైన చంద్ర పుల్లారెడ్డి బాట దళంలో మహబూబాబాద్ ఏరియా కమాండర్‌గా పనిచేశాడు. టేకులపల్లి మండలంలోని మేళ్ల మడుగు అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ అనంతరం ఎండీ రషీద్ అలియాస్ వేణు తన వద్ద ఉన్న తుపాకీ, రౌండ్లను మోకాళ్ల సమ్మయ్యకు అప్పగించి జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ ఆంగోత్ నరేష్‌కుమార్, టౌన్ సీఐ జబ్బార్ పాల్గొన్నారు.

నేటి నుంచి టీ-20 క్రికెట్ ట్రోఫీ

- వారం రోజుల పాటు సందడి
- నాలుగు మైదానాల్లో పోటీలు

హసన్‌పర్తి: సౌత్ ఇండియా ఇంజినీరింగ్ కాలేజెస్ టీ–20 ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు ఈనెల 3 నుంచి 9 వరకు వారం రోజుల పాటు కొనసాగుతాయి. ఈ పోటీలకు సౌత్ ఇండియా(ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పుదిచ్చేరి, తెలంగాణ, ఒరిస్సా) నుంచి 46 జట్లు పాల్గొననున్నాయి. పోటీల కోసం నాలుగు మైదానాలు సిద్ధం చేశారు. వరంగల్ ఎస్సార్ కళాశాల ప్రాంగణంలో మూడు మైదానాలు, ఎస్సార్ ఐటీ, హైదరాబాద్‌లో మరొక గ్రౌండ్‌లో పోటీలు నిర్వహించునన్నారు.

హెచ్‌సీఏ అంపైర్లు...

హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంపైర్లు ఈ పోటీలకు వ్యవహరించనున్నారు. క్రీడాకారులు, అంపైర్లకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, టోర్నీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

హాజరు కానున్న వివేక్..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు గడ్డం వివేక్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన

బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ వైద్యులు



ఎంజీఎం జంక్షన్ వద్ద ఆందోళన చేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

ఎంజీఎం: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లును లోక్‌సభలో అమోదించనున్న నేపథ్యంలో బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ ఐఎంఏ బ్రాంచి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రైవేట్ వైద్యులు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ సేవలను నిలిపివేసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు కాకతీయ మెడికల్ కళాశాల నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రి ఎదుట చేపట్టిన ఆందోళనలో ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సుదీప్, సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌ఎంసీ బిల్లు వల్ల ప్రైవేట్ మెడికల్ కళాశాల యాజమాన్యం యూజీ, పీజీ సీట్లలో వారి ఇష్టానుసారం ఫీజులు నిర్ణయించుకోవడమే కాకుండా 60 శాతం సీట్లను ప్రైవేట్ యాజమాన్యమే నింపుకోవడం జరుగుతుందన్నారు. ఈ బిల్లు వల్ల కేవలం ఐదు రాష్ట్రాల ప్రతినిధులను మాత్రమే నియమించడం వల్ల మిగిలిన రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి లక్ష్మీనారాయణ, విజయ్‌చందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రమీళ, సంధ్యారాణి, తాళ్ళ రవి, అశోక్‌రెడ్డి, చంద్రబాను, సుధాకర్‌రెడ్డి, అన్వర్‌మీయా, బందెల మోహన్‌రావు, ఆనంద్‌బోక్రె, సుదీర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

జనగామ అర్బన్: జిల్లా కేంద్రంలోని ధర్మ కంచ మినీస్టేడియంలో ఈనెల 4 నుంచి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహి స్తామని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్ అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ ఎంపికలో 10, 12, 14 ఏళ్ల లోపు బాల బాలికలు పాల్గొనవచ్చని చెప్పారు. జిల్లా స్థాయిలో అర్హత సాధించిన వారు జనవరి 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే అంతరజిల్లాల పోటీల్లో పాల్గొం టారని తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సీహెచ్.రవీందర్‌రెడ్డి, గులాం సంధాని, కోశాధికారి అశోక్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, రంజిత్‌కుమార్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయాలి

బచ్చన్నపేట: జిల్లా కేంద్రంలో కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 6న నిర్వహించే జిల్లా విద్యా సదస్సును విజయవంతం చేయాలని బీసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మండల సుభాష్ అన్నారు. మంగళవారం మండలంలోని పోచన్నపేటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మూర్తి ఆధ్వర్యంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగం–సాధికారత ఎక్కడా అనే అంశంపై కేయూ టైర్డ్ ప్రొఫెసర్ మురళీమనోహర్, స్త్రీవాద రచయిత్రి జ్వలితలు ఉపన్యసిస్తారని అన్నారు. కార్యక్రమంలో బీసీటీఏ మండల అధ్యక్షులు విష్ణుకుమార్, ప్రధాన కార్యదర్శి పర్శరాములు, సభ్యులు రమేష్, రవీందర్, సంధ్యారాణి, రమాదేవి,అజీమ్ పాషా పాల్గొన్నారు.

కొత్త జిల్లాలకు డైరెక్ట్ రిక్రూట్ ఎంపీడీఓలు

- మహబూబాబాద్‌కు నలుగురు
- రూరల్ జిల్లాకు ఇద్దరు,
- భూపాలపల్లికి ఇద్దరు
- జనగామ జిల్లాకు ఒక్కరు

వరంగల్ రూరల్: వరంగల్ ఉమ్మడి జిల్లాకు 9 మంది ఎంపీడీఓలను డైరెక్ట్ రిక్రూట్ చేస్తూ రాష్ట్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్‌కు నలుగురు ఎంపీడీఓలు, వరంగల్ రూరల్‌కు ఇద్దరు, జయశంకర్ భూపాలపల్లికి ఇద్దరు, జనగామ జిల్లాకు ఒక్కరిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా జిల్లాల వారీగా నియమితులైన ఎంపీడీఓల వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాకు వేణుగోపాల్, ఎ.శ్రీనివాస్, సింగారపు కుమార్, జి.బాబును కేటాయించారు. మరిపెడ ఎంపీడీఓగా సింగారపు కుమార్‌ను నియమిస్తూ జెడ్పీ చైర్పర్సన్ గద్దల పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా ముగ్గురికి పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. రూరల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీఓగా జి.పల్లవికి, పర్వతగిరి ఎంపీడీఓగా సంతోష్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. జనగామ జిల్లాలో శ్రీవాణికి పోస్టింగ్ ఇచ్చారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి

- సంక్షేమ భవనానికి 10 ఎకరాలు, రూ.10 కోట్ల నిధులు మంజూరు
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్


సమావేశంలో మాట్లాడుతున్న బండా ప్రకాష్

పాలకుర్తి: రాష్ట్రంలో ముదిరాజ్‌ల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం ఆవరణలో మాచర్ల ఎల్లయ్య అధ్యక్షతన మహాసభ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. తొలుత రాజీవ్ చౌరస్తాలో మహాసభ జెండాను జిల్లా అధ్యక్షుడు గట్టయ్య ఆవిష్కరించారు. ముందుగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా పెద్దమ్మగుడి వరకు తరలివచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో బండా ప్రకాష్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ముదిరాజ్ కులస్తులు రాష్ట్రంలో అత్యధికంగా 40 లక్షల జనాభా ఉన్నారనే విషయం గుర్తించిందని చెప్పారు. హైదరాబాద్‌లో 10 ఎకరాల స్థలంలో రూ.10 కోట్ల వ్యయంతో ముదిరాజ్ సంక్షేమ భవనం నిర్మాణం సీఎం కేసీఆర్ మంజూరు చేశారన్నారు. రూ.1000 కోట్లు మత్స్యకార్మికుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు వ్యయం చేయబోతుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, 600 చెరువులు, 50 వేలు ద్విచక్ర వాహనాలు, 4 వేల ఆటోట్రాలీలు, రిఫ్రిజిరేటర్లు, ఐస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకోవడానికి 80 శాతం సబ్సిడీ మంజూరు ఇస్తుందని వివరించారు. బీసీ 'డీ' నుంచి 'ఏ' గ్రూపులోకి మారడానికి సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నదన్నారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పల్లెబోయిన అశోక్, రాష్ట్ర యూత్ కార్యదర్శి జగన్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, జిల్లా సొసైటీ డైరెక్టర్లు నీల రాజు, యాదగిరి, నాయకులు రాములు, ఉమేశ్, రమేశ్, మండల అధ్యక్షుడు రమేశ్, అయిలయ్య, సురేష్, మల్లయ్య, స్వామి, నరేష్, చంద్రబాబు, లక్ష్మన్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతోనే అభివృద్ధి

- డీసీపీ మల్లారెడ్డి


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

జనగామ: వృత్తి నైపుణ్యంతోనే అభివృద్ధి సాధించవచ్చని, సమాజహితం కోరే దిశగా పయనించాలని డీసీపీ మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో మంగళవారం ఉమ్మ డి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి అ ధ్యక్షతన జరిగిన జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం రావడానికి సాగిన నేపథ్యంతోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పాటు స్వరాష్ట్రం కోసం సాగిన పోరులో వృత్తి కళాకారుల పాత్ర కీలకమన్నారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దైవంగా భావించే వృత్తిని దిగజార్చే విధంగా వృత్తిదారులు వ్యవహరించవద్దని సూచించారు. ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం ఇతర వర్గాలకు కల్పించే రాయితీలు ఇచ్చే విధంగా జీఓ తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వరంగల్, ఖమ్మం, సిద్దిపేట, యాదాద్రి, సూర్యపేట, మంచి ర్యాల జిల్లాల ప్రతినిధులు దయాకర్, నర్సింం హారావు, శేఖర్‌గౌడ్, వేణు, లాలు, రాజేష్, దయాకర్, శార ద, వి.లింగమూర్తి, కె.రాము, పాపయ్య, లక్ష్మీపతి, ఉపేం దర్, చంద్రప్రకాష్, వెంకన్న, చారి, భిక్షపతి, మోహన్, అక్బర్, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు. అనంతరం డీసీపీ మల్లారెడ్డి, సీనియర్ ఫొటో గ్రాఫర్లను సత్కరించారు.

ఫొటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, జనగామ సీనియర్ ఫొటోగ్రాఫర్ వి. లింగమూర్తి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓంసాయి గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా ఉల్లెంగుల పాపయ్య(జనగామ), అధ్యక్షుడిగా కామునిరాము(జనగామ), కార్యదర్శిగా దేవునూరి వెంకటేశ్వర్లు (జనగామ), కోశాధికారిగా కనపల్లి పురుషోత్తమచారి(జనగామ), ఆర్గనైజర్లుగా చౌదరపల్లి ఉపేందర్(జనగామ), పసునూరి గణేష్‌కుమార్(స్టేషన్‌ఘన్‌పూర్), ఉపాధ్యక్షులుగా కొన్నె సతీష్ (రఘునాథపల్లి), వలబోజు శ్రీనివాస్(నర్మెట), ఎండీ.అక్బర్(జనగా మ), శ్రవణ్ (పెంబర్తి), తాండ్ర ప్రవీణ్(జనగామ), సహాయ కార్యదర్శులుగా రాపెల్లి శాంతయ్య(బచ్చన్నపేట), వర్ధమాను శ్రీను(పాలకుర్తి), అమృతం ఆంజనేయులు(దేవరుప్పుల), సుంకరి యాదగిరి(తరిగొప్పుల), కార్యవర్గసభ్యులుగా ఊడుగుల వెంకన్న(లింగాలఘణపురం),కృష్ణ (జనగామ), దయానందగిరి(కొడకండ్ల), స్వామి(గుండాల), నాగరాజు కుమార్ (చిల్పూర్), కృష్ణ (జఫర్‌గడ్) ఎన్నికైనట్లు వివరించారు.


రాము, అధ్యక్షుడు

ప్రజావ్యతిరేక పాలనపై ఉద్యమించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

జనగామ అర్బన్: తెలంగాణ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గద్దెదింపడానికి ప్రజాతంత్ర, లౌకిక, వామపక్షశక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ స భ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. పట్టణంలోని గబ్బెట్ల గోపాల్‌రెడ్డి భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మె ల్యే రాజారెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత నెల డిసెంబర్‌లో నిర్వహించిన రాష్ట్ర సమితి సమావేశాల్లో రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులతో పాటు 2019లో నిర్వహించబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలను రూపొం దించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రొఫెసర్ కోదండరాం స్థాపించబోయే పార్టీని సైతం కలుపుకొనిపోతామన్నారు. జనగామలో మార్చి 4, 5 తేదీల్లో జిల్లా, ఏప్రిల్ 1, 2, 3, 4 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

అభివృద్ధి నిరోధకుడిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా అభివృద్ధికి నిరోధకుడిగా మారాడని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.రాజారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా తన అభివృద్ధికి పాటుపడుతున్నాడే తప్ప ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు, రాష్ట్రసమితి సభ్యులురాలు, సుగుణమ్మ, పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

గుండాల: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ఎస్.యాదయ్య సూచించారు. మంగళవారం స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి భోజన వడ్డింపును, విద్యార్థుల విద్యపై పరిశీలించిన సందర్భంగా ఆ యన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచిం చా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధి కారి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులపరిశీలన

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డీఈఓ యాదయ్య పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పాఠశాలలోని సైన్స్, మ్యాథమ్యాటిక్స్ ల్యాబ్‌లను సందర్శించారు. పదో తరగతి సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్న తీరును చూసి హెచ్ఎం మల్లికార్జున్ పనితీరును మెచ్చుకున్నారు. విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ శనిగరం సోమయ్య ఉచితంగా అందజేస్తున్న మినరల్ వాటర్‌ను చూసి అభినందించారు. ఎంఈఓ చంద్రారెడ్డి, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.


గుండాల: విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈఓ యాదయ్య

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి

జనగామ అర్బన్: జిల్లాలోని పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని పద్మశాలీ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) జిల్లా అధ్యక్షుడు బోగ రాందయాకర్ అన్నా రు. క్లాంరోడ్డు సమీపంలో శ్రీభక్త మార్కండేయస్వామి దేవాలయంలో మంగళవారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులదైవమైన భక్తమార్కేండేయస్వామి ఆలయంతో పాటు పంచముఖ ఆం జనేయస్వామి, సుబ్రమణ్యస్వామి నవగ్రహాల దేవాలయాలు నిర్మించడానికి దాతలు విరివిగా సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. కేఎల్ఎన్ స్వామి, కందుల సత్తయ్య, శ్రీరాం శ్రీని వాస్, కాముని వేణు, సంతోష్, ఏల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నదంటే ఉన్నది..!

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరపిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్లపాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందడం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.


తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగా ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద పాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్ఓతో మాట్లాడారు.

ఆర్అండ్‌బీ పనులపై..

ఆర్అండ్‌బీ పనులలపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చే

2018 జాతర అనంతరం పలు
బ్లూ బుక్ తయారు చేయాలని క
రైన ఇబ్బందులు, భవిష్యత్ జాత
మేరకు ప్రణాళిక తయారు చేయ
ప్రతి శాఖ పనికి సంబంధించిన
బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో
వేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్
కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్ఓ
డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎ

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను

ఎస్ఎస్‌తాడ్వాయి: జాతరలో
జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ
మురళి మంగళవారం పరి
మేడారం వరకు అటవీశా
స్థలాలను వారు సందర్శించ
ఎస్పీ స్థానిక అధికారులకు త
పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు
వేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాల

మేడారం కళకళ

ఎస్ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.




సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాం




స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్

ం వద్దు



ే రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు ్టపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిష ంపై కలెక్టర్ డీఎఫ్ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ రెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్ఓ ిపారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ ్పారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ్చ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు రించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్ట ు అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి ్మక్క ఆర్చి వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని ్టర్ అధికారులతో చర్చించారు.

యాలి

అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు లెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదు తరలో పనులపై అధికారులు తమ ఆలోచనల ాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ఫొటోలను కూడా తీయాలని వివరించారు. ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమా ్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, ంహెచ్ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

ం పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి మహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ శీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని ు, పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ ారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ గిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘ ాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు



ాంప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్



నిర్మాణమవుతున్న ఆర్టీ

మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం



మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్ఓఎఫ్ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..


మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.





వస్తువులను సేకరిస్తున్న అధికారులు

పప్పు దినుసులు దంచుకునే రోలు









కొడవలి

రోకళ్లు

ఇప్పపువ్వు బుట్ట



వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు



డోలు



దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష



భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం

సమాచారం

నేడు ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌ల ప్రారంభం

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో 1.5కోట్ల నిధులతో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీ ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌లు, ల్యాబ్‌లు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు ప్రారంభించనున్నట్లు నిట్ పీఆర్వో రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక విద్యను బోధించే కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అధ్యాపకులకు బోధనలో అత్యాధునిక మెళకువలు అందించేందుకు రెండు సంవత్సరాల క్రితం నిట్‌లో ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీని ప్రారంభించారు. నిట్ డైరెక్టర్ చీఫ్ ప్యాట్రన్‌గా వ్యవహరిస్తూ ఏకకాలంలో 250 మంది అభ్యర్థులు బోధనను అందించేందుకు 1.5 కోట్లతో అత్యాధునిక క్లాస్‌రూంలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. నిట్‌లోని ఐసీటీ అకాడమీ ద్వారా రాబోయే రోజుల్లో ఐఐటీ రూర్కీ, జబల్‌పూర్, నిట్‌పాట్నా, ఎంఎన్ఐటీ జైపూర్‌లోని అధ్యాపకులకు సేవలందించనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నూతన సంవత్సర డైరీని బుధవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు హన్మకొండ సహకారనగర్ (హంటర్ రోడ్డు)లోని విష్ణుప్రియ గార్డెన్‌లో జరగనున్న విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సభలో 2018 డైరీని ఆవిష్కరించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

6న జెడ్పీ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6న జరగనుందని జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.విజయ్‌గోపాల్ తెలిపారు. హన్మకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో 6న ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

జనగామలో నకిలీ నోట్లు



జిల్లా కేంద్రం అడ్డాగా దందా

- రూ.2 వేలు, రూ.500 నోట్ల తయారీ
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి కరెన్సీ పేపర్?
- సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసుల విచారణ

జనగామ: కష్టపడకుండా రూ.కోట్లు సంపాదించాలనే అత్యాశతో కొంతమంది నకిలీ నోట్ల వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) తర్వాత కొత్తగా వచ్చిన రూ.2 వేల నోటు తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. టెక్నాలజీని ఆసరాగా చేసుకుని నకిలీ నోట్లను తయారు చేస్తూ జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల పరిధిలో బ్రోకర్లను నియమించుకుని నకిలీ నోట్ల చెలామణి చేస్తున్నట్లు సమాచారం. అసలు రూ.30 వేలు ఇస్తే దొంగ నోట్లు రూ.లక్ష ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తీగ లాగితే డొంక కదిలినట్టుగా ఒక్కో విషయం బయటకు వస్తోంది.

జనగామ జిల్లా కేంద్రంగా నకిలీ నోట్ల చెలామణి సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రహస్య ప్రదేశంలో కంప్యూటర్, ప్రింటర్లు, స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకుని రూ.2 వేలు, రూ.500 నకిలీ నోట్లు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ నోట్లను తయారీకి అవసరమయ్యే పేపర్‌ను హైదరాబాద్‌కు చెందిన ఏజెంట్ల ద్వారా తెప్పించుకున్నారు. ఈ పేపర్ పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి రవాణా చేసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు వైపులా అచ్చు వేయగలిగే వారికే నకిలీ నోట్ల తయారీ సాధ్యమవుతుందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

రాత్రి సమయంలోనే ముద్రణ..

జనగామ వ్యక్తులతోపాటు హైదరాబాద్, ఉమ్మడి జిల్లాలోని భూపాలపల్లి, వరంగల్‌కు చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి జిల్లా కేంద్రంగా నకిలీ నోట్లు చెలామణి చేస్తున్నారనే అనుమానం కలుగుతోంది. కేవలం రాత్రి సమయంలోనే నోట్లను ముద్రిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా ముద్రించిన నోట్లను మార్కెట్‌లో చెలామణి అయ్యేలా పక్కా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, గ్రామాల్లోని పలువురు వ్యక్తులను పరిచయం చేసుకుని ఒకటికి ఏడు రెట్లు డబ్బులు ఇస్తామని ఎరచూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

పోలీసుల అదుపులో ముగ్గురు?



నకిలీ నోటు మార్చిన వ్యక్తి కారు వివరాలను సీసీ పుటేజును పరిశీలిస్తున్న జనగామ ఎస్సై పరమేశ్వర్

నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ముగ్గురిని జనగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత నెల 28న జిల్లా కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు రూ.2 వేల నకిలీ నోటుతో సరుకులను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ ఫుటేజీల ఆధారంగా విచారణ కొనసాగించారు. కారులో ఎవరు వచ్చారనే కోణంలో వివరాలు సేకరించారు. రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, కంప్యూటర్, ప్రింటర్, స్కానర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఇద్దరు వ్యక్తులు జనగామకు చెందిన వారు కాగా.. మరో వ్యక్తి అడ్రస్ తెలియాల్సి ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. కాగా, డీమానిటైజేషన్ సమయంలో జనగామకు చెందిన ఇద్దరు వ్యక్తుల ప్రమేయం సంచలనం కలిగించింది. ఒకరిని భూపాలపల్లి, మరొకరిని హైదరాబాద్ పోలీసులు పట్టుకుపోయిన విషయం అందరికి తెలిసిందే. ఎక్కడ నకిలీ నోట్ల ముఠా పట్టుబడినా జనగామ పేరు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.

విచారణ చేస్తున్నాం



గత నెల జిల్లా కేంద్రంలో రూ.2 వేల దొంగ నోటు వచ్చిన సంఘటనలో కేసు నమోదు చేసినం. దీనిపై విచారణ కొనసాగిస్తున్నాం. ఇప్పటి వరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదు. దొంగ నోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై ఆరా తీస్తున్నాం.

– బాపురెడ్డి, ఏసీపీ, జనగామ

కేయూ విద్యార్థుల ఆందోళన

- పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్
- సమావేశం అనంతరం వాయిదా వేసిన అధికారులు
- 17నుంచి మళ్లీ పరీక్షలు



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం పలు పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులు పరిపాలనా భవనంలో వీసీ చాంబర్‌వద్ద ఆందోళనకు దిగి ధర్నా చేశారు. సిలబస్ పూర్తికానందునా మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 5నుంచి జరగబోయే వాటిని వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. పరీక్షలు నిర్వహిస్తే తాము బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పీడీఎస్‌యూ కేయూ ఇన్‌చార్జి సూత్రపు అనిల్, బాధ్యులు వెంకటరెడ్డి, సంపత్, ఉపేందర్, రంజిత్, సాయి, సౌజన్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో సమావేశం..

విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో యూనివర్సిటీ అధికారులు ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో, పరీక్షల నియంత్రణాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని నిర్ణయించారు. ఈనెల 17నుంచి పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నామని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి వెల్లడించారు.

కేయూ ముచ్చట్లు

ఉద్యోగాల కోసం ఉద్యమించాలి

ఓయూ ప్రొఫెసర్ ఖాసీం



సభలో అభివాదం చేస్తున్న ఓయూ ప్రొఫెసర్ ఖాసీం తదితరులు

కేయూ క్యాంపస్: ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఉద్యమించాలని ఓయూ ప్రొఫెసర్ ఖాసీం పిలుపునిచ్చారు. ఉద్యోగాల సాధన పోరాట యాత్ర గత నెల 27న హైదరాబాద్‌లో ప్రారంభం కాగా మంగళవారం కాకతీయ యూనివర్సిటీకి చేరుకుంది. ఈ సందర్భంగా ముగింపు బహిరంగ సభ నిర్వహించేందుకు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల బాధ్యులు ఉపక్రమించారు. సభకు కేయూ వీసీ అనుమతి ఇవ్వకపోవడంతో పాటు పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కేయూలోని ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలోని వేపచెట్టు కింద ఖాసీం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలల్లోనూ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంతేగాకుండా అందులో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నేటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి జీఓ తీసుకురాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమించే వారిగొంతు నొక్కాలని చూస్తుందన్నారు. నిరుద్యోగ విద్యార్థి, యువజన సంఘాలు ఉద్యోగ నియామకాలు జరపాలని పోరాడుతున్నారని, కేయూలో కనీసం సభ నిర్వహించేందుకు కూడా వీసీ, రిజిస్ట్రార్‌లు అనుమతించకపోవటం గర్హనీయమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తోందని ఖాసీం విమర్శించారు. తెలంగాణ సాధించుకున్న సందర్భంలోనే రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసి నిప్పులాంటి చైర్మన్‌ను నియమిస్తామని, రాష్ట్రంలోని ఒక లక్షా 7వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు 10 వేల ఖాళీలనే భర్తీ చేశారని.. మిగతా పోస్టులు ఎప్పుడు భర్తీచేస్తారని ప్రశ్నించారు. ఈ సభలో పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఖాళీలతో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నియంతలా వ్యవహరించిన ప్రభుత్వాలకు ఏ గతిపట్టిందో రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి అదే గతి పట్టనుందన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.విజయ్‌కుమార్, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శివ రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కె.రమేష్, ఏఐఎస్‌బీ ఉపాధ్యక్షుడు హకీంనవీద్, టీవైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఫణికర మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు దొగ్గెల తిరుపతి, దుర్గం సారయ్య, చిరంజీవి, నాగార్జున, క్రాంతి, నరేష్, చందు, వెంకట్, వీరభద్రం, నరేష్, చందు, రాజేష్, నర్సింగరావు, రాజేంద్రప్రసాద్, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



పంచ్ పడితే పతకమే!



- ❖ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- ❖ సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- ❖ దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ❖ ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ✧ ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- ✧ మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- ✧ వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



“ ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అందని ద్రాక్ష!

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

‘ ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో ‘ద్రాక్ష’ సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.

వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ :
రాజా ది గ్రేట్
దేవి: ఎంసీఏ
స్వర్ణకళామందిర్ : హలో...

వైద్య సమాచారం

జనగామ: జనగామ ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ వినయ్ అందు బాటులో ఉంటారని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ తెలిపారు.

ఏటీఎం వద్ద జనం రద్దీ



జనగామ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఏటీఎంలలో డబ్బులు లేకపోవడంతో జనగామ–హైదరాబాద్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఏటీఎం వినియోగదారులతో నిండిపోయింది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన క్రమంలో పలువురు డబ్బులకు ఏటీఎంలను ఆశ్రయించారు.

ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి

జనగామ: రెవెన్యూ ఉద్యోగులు అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. రెవెన్యూ ఎంప్లాయీస్ యూనియన్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌ను కలిశారు. అనంతరం సంఘ డైరీ, క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ వనజాదేవి, కలెక్టరేట్ ఏఓ విశ్వప్రసాద్, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, ట్రెస్సా అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి రాజు, జనగామ డివిజన్ అధ్యక్షులు వి.అనిల్‌బాబు, కలెక్టకరేట్ అధ్యక్షులు టీవీఆర్ మూర్తి, నాయకులు నాగేశ్వరావు, సమ్మక్క, మోసిన్, వీరప్రకాష్, అండాలు, భగత్ కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

జేసీని కలిసిన గెజిటెడ్, టీఎన్జీవో ఉద్యోగుల సంఘం నేతలు

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గెజిటెడ్, టీఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం జేసీ వనజాదేవిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, సంఘ నాయకులు గట్టుమల్లు, అమ్జద్ అలీ, పద్మజారమణ, శ్రీపతి, శ్రీనివాస్, డీటీఓ రమేష్‌రాథోడ్, సాగర్, సాయిచరణ్ జేసీకి పుష్పగుచ్ఛం అందించి స్వీట్లను తినిపించారు.

‘కొమ్మూరి’ జన్మదిన వేడుకలు



జనగామ అర్బన్: వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

జనగామ అర్బన్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొమ్మూరి యువసేన జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి క్రాంతి ఆధ్వర్యంలో వర్ధన్ అనాథ ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన నాయకులు చిన్న, పవన్‌రాజ్, సానిక శ్రీను, రాజేష్‌యాదవ్, భీంరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జనగామ అసెంబ్లీ ఇన్‌చార్జి సౌడ రమేష్ ఆధ్వర్యంలో గిర్నిగడ్డ ప్రాంతంలోని గోక రామలింగయ్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. మునిసిపల్ వైస్ చైర్మన్ నాగారపు వెంకట్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో జనగామ సీటు కైవసం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో శోభనబోయిన అనురాధ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాజ్‌యాదవ్, సీనియర్ నాయకులు హరిశ్చంద్ర గుప్త, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ, మం డలా ధ్యక్షుడు ఉపేందర్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆగారెడ్డి, మత్స్యసెల్ జిల్లా కన్వీనర్ అం జయ్య, జగదీష్, బాలయ్య, ఉదయ్‌చందర్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: బీజేపీ మండల అధ్యక్షుడు తలకొక్కుల రవి అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాంనర్సింహారెడ్డి, ప్రసాద్, రాజయ్య, నవీన్, ప్రతాప్, మహేందర్, జైపాల్ పాల్గొన్నారు.

ఇసుక తరలింపు ఆపండి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

జనగామ: లింగాలఘనపురం మండలం చీటూరు వాగు నుంచి ఇసుక తరలింపు ఆపాలని కోరుతూ సర్పంచ్ కె.పద్మ, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, రైతులు అయిలయ్య, కుమారస్వామి, బుచ్చయ్య, యాదగిరి, నరేష్, వీరయ్యలు జేసీ వనజాదేవికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ వాగులో 30 బోర్లు, 20 బావులు ఉన్నాయని, ఇసుక తరలింపుతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 200 కుటుంబాలు వాగుపై ఆధారపడి జీవిస్తున్నాయని, వెంటనే ఇసుక తరలింపు అనుమతులను రద్దు చేయాలని వేడుకున్నారు.

శ్మశానవాటిక పనుల్లో ప్రజాధనం దుర్వినియోగం

జనగామ అర్బన్: మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌లో నిర్మిస్తున్న శ్మశానవాటిక పనుల్లో నాణ్యత లోపించిందని టీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజ్మీరా సురేష్‌నాయక్ అన్నారు. టీఎస్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో మంగళవారం శ్మశానవాటిక పనులను ఆయన సందర్శించారు. ఎర్రగొల్లపహాడ్, అజ్మీరాతండా దారిలో నిర్మిస్తున్న పనులకు ఎంపీపీ బైరగోని యాదగిరిగౌడ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ఆయన స్పందించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పనుల్లో నాణ్యత లోపం జరుగకుండా చూడాలని కోరారు. అజ్మీరారమేష్, రవికుమార్, అరుణ్‌నాయక్, తేజావత గణేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలి

తరిగొప్పుల:

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో నమ్మకం కల్పించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ యూనియన్ తెలంగాణ స్టేట్ మండల అధ్యక్షుడు కౌడ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ భగవాన్ నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం చంద్రమౌళి, శ్రీదేవి, పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, రామానుజం, జైపాల్‌రెడ్డి, చల్లా రమణి, వరప్రసాద్, అశోక్, వనజారాణి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు



జనగామ అర్బన్: భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సిద్దెంకికి చెందిన ముస్త్యాల రాజు ముదిరాజ్ నియమితులైనట్లు మండల అధ్యక్షుడు మార్క ఉపేందర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బీజేపీని గ్రామస్థాయిలో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తన నియామాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి

బచ్చన్నపేట:

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని హెచ్‌ఎంలు రాము, నర్సింహారెడ్డి, బం దారపు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని కొడవటూరు, కేసిరెడ్డిపల్లి, బండనాగారం గ్రామాల పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలలే దిక్సూచీ అని అన్నారు. మంచిగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మహ్మద్ సలీం
తహసీల్దార్, తరిగొప్పుల
అంశం : భూ ప్రక్షాళన సదస్సులు

తరిగొప్పుల:

ప్రశ్న: భూప్రక్షాళనకు సంబంధించిన గ్రామ సభలు పూర్తయ్యాయా?

జవాబు: గ్రామ సభలు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించాం.

ప్రశ్న: సభల్లో ఎలాంటి సమస్యలు పరిష్కరించారు?

జవాబు: విరాసత్, పట్టదారు పేరు, తండ్రి పేరు, ఖాతా నంబర్లు తప్పు పడిన వాటిని పరిష్కరించాం. కోర్టు తగాదాలో ఉన్న వాటిని మాత్రం పెండింగ్‌లో ఉంచాము.

ప్రశ్న: ఏమైనా ప్రభుత్వ భూమిని గుర్తించారా?

జవాబు: మండలంలోని అబ్దుల్‌నాగారం లో 70 ఎకరాలు, అక్కరాజుపల్లిలో 3 ఎకరాలు, పోతారంలో ఐదు ఎకరాల లోపు ప్రభుత్వ భూమిని గుర్తించాము.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x-3$, AE=$8x-7$, BD= $3x-1$, CE= $5x-3$ అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

$\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?


జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..
దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.
నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.
పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం
AC = x మీ. అనుకుంటే..
పటం నుంచి AE = 24 మీ.,
CE = CD–DE =12 – 5 = 7 మీ.
లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం
$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$
$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$


$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి
$(AQ)^2=(AC)^2 + (QC)^2$,
$(BP)^2 = (BC)^2 + (CP)^2$
$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$
($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.




పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..
$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$
రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి
$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$
$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$
$\Rightarrow 576+100 = 4(AB)^2$
$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$
$\therefore AB = 13$ సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,
AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.
13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి $\times$ ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి$\times$ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$

$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$


= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.







అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఐఎంఏ నాయకులు

‘ఎన్‌ఎంసీ’ మాకొద్దు..

ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ల నిరసన

జనగామ అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్‌ను (ఎన్‌ఎంసీ) నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైద్యులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనగామ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ శ్రీదేవసేనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ అవినీతి, అశ్రీత పక్షపాతమే ఎంసీఐ రద్దుకు కారణమైతే.. వ్యవస్థలో అన్ని సంస్థలు రద్దుచేయాల్సి వస్తుందని వివరించారు. జాతీయ వైద్య కమిషన్.. మెడికల్ మాఫియాకు ఊత మిచ్చే విధంగా ఉందని వారు మండి పడ్డారు. వైద్య కమిషన్‌తో పాటు సలహామండలిలో కూడా 30 రాష్ట్రాలకు తగిన ప్రాతినిధ్యం, అధికారం ఉండే విధంగా ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎంసీ బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవడం గానీ సవరించడం చేయాలని వారు డిమాండ్ చేశారు. కేబినెట్ అనుమతితో లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు 2017 గురించిన వాస్తవాలను పరిశీలించి ఐఎంఏ అభ్యంతారాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, కార్యదర్శి గబ్బెట్ట గోపాల్‌రెడ్డి, ఎథిక్స్ కమిటీ చైర్మన్ లవకుమార్‌రెడ్డి, సెంటర్ కౌన్సిల్ మెంబర్ రాజమౌళి, పి. నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

‘టెన్త్’లో జిల్లాను అగ్రగామిగా నిలబెట్టాలి

కలెక్టర్ శ్రీదేవసేన


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన, నాయకులు

జనగామ అర్బన్: ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి పదో తరగతి పరీక్షలో జిల్లాను మరోసారి రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెట్టాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అధిక గ్రేడింగ్ పాయింట్లు సాధించి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, జిల్లా కార్యదర్శులు కె. అశోక్, సుధీర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కేజీబీవీ జిల్లా కన్వీనర్ కల్పనాదేవి, కోకన్వీనర్ చైతన్య పాల్గొన్నారు.

బింకి లేపుతున్న మంకి..!



ఎప్పుడోసారి.. తమకు దాహం వేసిన సమయంలో కోతులు తాటిచెట్లపైకి ఎక్కి కల్లు సేవిస్తుండడం చూస్తుంటాం.. కానీ.. ఈ ఫొటోలో కనిపిస్తున్న వానరం కల్లు ప్రియుల్లాగా నిత్యం అదే పనిగా పానీయం తాగుతూ కనిపిస్తుండడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పాలకుర్తి మండల కేంద్రంలోని ఊరచెరువు కట్ట సమీపంలో కల్లు తాగేందుకు నిత్యం స్థానికులు వస్తుంటారు. అయితే వారు కల్లు సేవించడాన్ని చూస్తున్న ఓ కోతి మండువకు వస్తూ చాలా సమయం అక్కడే తిరుగుతోంది. గమనించిన స్థానికులు వానరం దగ్గరికి వెళ్లి ఆకు చేతికి ఇచ్చి కల్లు పోయడం ప్రారంభించారు. రుచి మరిగిన కోతి సీసాలకు సీసాలు లేపుతూ ఎంజాయ్ చేస్తోంది.

- పాలకుర్తి టౌన్


కల్లు పోస్తున్న స్థానికులు


గుటకలు వేస్తూ తాగుతున్న కోతి



చేతిపంపునకు మరమ్మతు చేయరూ!



తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామ శివారు చెన్న కుంట తండాలో చేతిపంపు మరమ్మతుకు నోచుకోవడం లేదు. దీంతో తండాలో గిరిజనులు బోర్లు, వ్యవసాయ బావుల వద్ద నీళ్లు తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

కేజీబీవీలో 'నూతన' మెనూ

- నెలలో నాలుగు సార్లు కోడి, రెండుసార్లు మేక మాంసం
- మిగతా రోజుల్లో గుడ్లు, భోజనంలో నెయ్యి
- 1 నుంచి అమలు
- జిల్లా వ్యాప్తంగా 1857మందికి లబ్ధి

గుండాల: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోని విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా మెనూలో పలు మార్పులు చేసింది. ఉచిత వసతితో పాటు విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జనవరి 1 నుంచి కొత్త మెనూ అమలు చేస్తుంది. ఇటీవల హైదరాబాద్‌లో కస్తూర్బా స్పెషలాఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నూతనంగా మేక మాంసంతో పాటు భోజనంలో నెయ్యి ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటన చేసిన మేరకు అమలులోకి వచ్చింది. ఈ మేరకు నెలలో నాలుగుసార్లు చికెన్, రెండు, నాలుగవ ఆదివారాల్లో మేక మాంసాన్ని అందించే విధంగా మెనూ రూపొందించారు. చికెన్, మటన్ పెట్టని రోజుల్లో రోజుకో గుడ్డు, భోజనంలో నెయ్యి అందించనున్నారు.

1857 మంది బాలికలకు పౌష్టికాహారం..

జిల్లాలో 13 కస్తూర్బా బాలికల పాఠశాలలు ఉండగా వీటిలో 1857 మంది విద్యార్థినులు 6 నుంచి 10వ తరగతి చదువుతున్నారు. నూతనంగా అమలు చేస్తున్న మెనూతో వీరందరికీ రక్త హీనత లోపం, ఇతర అనారోగ్య సమస్యలు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఇప్పటికే అనేక సౌకర్యాలు..

బడి బయటి పిల్లలకు విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల పాఠశాలల్లో విద్యార్థినులకు ఇప్పటికే అనేక సౌకర్యాలు కల్పించారు.



గుండాల కస్తూర్బాలో భోజనం చేస్తున్న విద్యార్థినులు

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్‌లో రోజు రోజు వేర్వేరు రకాలతో విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారు.

చాలా సంతోషం



మాకు రెండుసార్లు మేక మాసం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే ఇంటిని మరిపించేలా మాకు అన్ని రకాల ఆహార పదార్థాలు అందిస్తున్నారు.

- ఎం.అశ్విని, పదో తరగతి

చదువుకుంటాం..



ప్రభుత్వం మాకు కల్పిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకుంటాం. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా చదువులో రాణిస్తాం.

- జి.అంకుశ, 9వ తరగతి

ఉపయోగకరం ..

పాత మెనూతో పాటు కొత్తగా అమలు చేస్తున్న రెండు సార్లు మేక మాసం పెడతామని డెప్యూటీ సీఎం తీసుకున్న నిర్ణయం విద్యార్థినులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఆరోగ్యంగా ఉండటానికి దోహద పడుతుంది.

- ఎస్.యాదయ్య, జిల్లా విద్యాశాఖాధికారి

కొడకండ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

కొడకండ్ల: కొడకండ్ల మండల అభివృద్ధిపై పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు కుందూర్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రేగుల గ్రామంలో రూ.7 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన కొడకండ్లకు ఎమ్మెల్యే పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాంకాలి సోమయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ సిందె రామోజీ, నాయకులు బాకి ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి, సోమారపు అయిలయ్య, పీఆర్ ఏఈ శేషం కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

వేసవికాలపు పీపీ సెలవులు ఇవ్వాలి

దేవరుప్పుల: వేసవి సెలవు దినాల్లో పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ కోసం విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయుల పెండింగ్ పీపీ సెలవులు ఇవ్వాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాపాక లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్పహాడ్ పాఠశాలలో ఆ సంఘ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన నేపథ్యంలో వేసవిలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేస్తూ భాషాపండితులు, పీఈటీలకు అప్‌గ్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జోగు వరప్రసాద్‌రావు, పోకల రవీందర్, నర్సింహ్మానాయక్, రాజేందర్, శ్రీనివాస్, రాములు, సధాకర్, నవీన్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రైవేట్ ఆస్పత్రుల బంద్

తొర్రూరు: నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ పిలుపు మేరకు డివిజన్ కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీలను ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు మంగళవారం బంద్ పాటించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌ఎంసీ బిల్లును తీసుకువచ్చి ఆస్పత్రులను నిర్వర్యం చేసే కుట్రలు చేయడం మానుకోవాలన్నారు. డాక్టర్స్ రాజేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రాజు, స్వరూప్‌కుమార్, రామనర్సయ్య, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శిగా ఉపేందర్

నెల్లికుదురు: బీసీ సంక్షేమ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన సుదగాని ఉపేందర్‌ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేసంఘం జిల్లా అధ్యక్షుడు అన్నారపు యాకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఒకరిపై కేసు

దేవరుప్పుల: ఓ మహిళను వేధించిన విషయమై ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రామరాజుపల్లికి చెందిన ఓ వివాహితురాలును అదే గ్రామానికి చెందిన మాదారపు కృష్ణ అనే వ్యక్తి వెంబడిస్తూ తరచూ వేధించడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేశామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

జీవాలకు టీకాలు వేయించాలి

గుండాల: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఇస్తున్న గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్మజాల, కొమ్మాయిపల్లి గ్రామాలలో 655 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మేకల రమేష్, ఏలూరి విజయ, సుద్దాల పశు వైద్యాధికారి యాకూబ్, జేవీవో వేణు, గోపాల మిత్రులు గోవింద్, కిష్టయ్య, నరేష్, శ్రీను తదితరులు ఉన్నారు.



టీకాలు వేస్తున్న వైద్యాధికారి నరేష్

టీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

పెద్దవంగర: కార్యకర్తలు టీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు ఈదూనూరి ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిట్యాల, చిన్నవంగర గ్రామాల్లో టీఆర్‌ఎస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 54కోట్లతో నూతనంగా ఏర్పడిన పెద్దవంగర మండల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎర్రబెల్లి కేటాయించినట్లు పేర్కొన్నారు. కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, జెడ్పీటీసీ కమలాకర్, రహిమ్మోదిన్, శ్రీనివాస రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

12
మన పాలకుర్తి
సాక్షి జనగామ
బుధవారం l జనవరి l 3 l 2018



వెండితెర



తొర్రూరు సినిమాలు
వెంకటేశ్వర:ఖాకీ – 8978044593
రామకృష్ణ:కేరాఫ్ సూర్య – 9440480076
అశ్విని: స్నేహమేరా జీవితం – 9848005216
పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– పీఎస్వీ గరుడవేగ – 9676062114

వ్యవసాయరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సుధాకర్‌రావు

దేవరుప్పుల: శాశ్వత ప్రాతిపదికన వ్యవసాయరంగాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం మడలకేంద్రంలోని ఉపసర్పంచ్ బబ్బూరి యాదగిరికి పితృవియోగం పొందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాధాపురంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి అశోక్‌రెడ్డి తల్లి నీరజాదేవి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈయన వెంట టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మెలుగూరి రమేష్, రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ దయాకర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఈదునూరి నర్సింహ్మారెడ్డి, సర్పంచులు బోనగిరి నర్సింహ్మ, వజ్రమ్మ, ఎంపీటీసీ రామ్‌సింగ్, తదితరులు ఉన్నారు.

తప్పని వంట కష్టాలు!

తొర్రూరు రూరల్: మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. వంట గ్యాస్ లేక కట్టెల పొయ్యిపైనే వంటకాలు చేస్తూ సకాలంలో వంట అందించలేక పోతున్నారు. ప్రభుత్వం గ్యాసులు అందించి సమస్య పరిష్కరించాలి.



6న తలనీలాలు, కొబ్బరికాయల వేలం

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో తలనీలాలు ప్రోగు చేసుకోవడం, కొబ్బరికాయలు పూజా సామగ్రి అమ్ముకొనేందుకు లైసెన్స్ పొందేందుకు 6న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ దేవులపల్లి సదానందం మంగళవారం తెలిపారు.

రైతును ఆదుకున్నది కాంగ్రెస్సే

డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

తొర్రూరు రూరల్: రైతును ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని పోలెపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గుండగాని వెంకన్న తండ్రి నారాయణ, దుబ్బతండాలో దారావత్ ఈశ్వర్‌లు మృతి చెందగా వారి కుటుంబాలను మంగళవారం జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కూరి రవీంద్రాచారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెం మాజీ సర్పంచ్ మృతి

కొడకండ్ల: మండలంలోని రామన్నగూడెం మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కున్సోత్ లచ్చునాయక్(సర్పంచ్‌తండా) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడు. తన బైక్‌పై మొండ్రాయికి వెళ్లే క్రమంలో బ్యాలెన్స్ తప్పి రోడ్డు పక్కనున్న బోర్డుకు ఢీకొనడంతో అతనికి బలమైన గాయాలు కాగా వెంటనే వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు.

నివాళులర్పించిన జంగా

లచ్చునాయక్ మృతిపై డీసీసీబీ మాజీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి జంగా రాఘవరెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. లచ్చునాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అతని కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. అలాగే మొండ్రాయిలో మృతి చెందిన భానోత్ రాములమ్మ, ఏడునూతులలో అంకటి వెంకన్న, తల్లోజు రామాచారిలు మృతి చెందగా వారి కుటుంబసభ్యులను కూడా జంగా పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

నీరజాదేవికి నివాళులు

దేవరుప్పుల: మండలంలోని మాధాపురానికి చెందిన వీరారెడ్డి నీరజాదేవి మృతి చెందగా ఆమె మృత దేహంపై డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు వీరారెడ్డి అశోక్‌రెడ్డి, చెల్లెలు సుకన్యలను పరామర్శించి ఓదార్చారు. ఈయన వెంట ఉప్పల సురేష్‌బాబు, బ్లాక్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, సీతారాంపురం ఎంపీటీసీ బస్వ వెంకన్నగౌడ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

పాలకుర్తి టౌన్: మండలకేంద్రానికి చెందిన 14మంది టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో మంగళవారం మండలకేంద్రంలో టీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న ఆధ్వర్యంలో చేరిన వారిలో ఎద్దు రాజశేఖర్, జిల్లా మనోహర్, కత్తుల రాజు, గట్టయ్య, గద్దె వెంకన్న, మల్లయ్య, పొగాకు పరుశరాములు, వల్లాల సునీల్‌కుమార్, జనార్దనాచారి, పర్శరాములు, తదితరులు ఉన్నారు.



కొడకండ్ల: లచ్చునాయక్ కుమారుడిని ఓదారుస్తున్న జంగా

స్వపరిపాలనతో నాయకత్వపు లక్షణాలు



స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

దేవరుప్పుల: స్వపరిపాలనతో విద్యార్థుల్లో నాయకత్వపు లక్షణాలు పెంపొందుతా యని మండల విద్యాధికారి మేకల రవికుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(చెర్ల)లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం అంబటి అంజయ్య, ఉపేందర్, ఉమారాణి, నర్సింహానాయక్, అంగన్‌వాడీ వర్కర్లు సులోచన, శోభ, అంజమ్మ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల ఇన్‌చార్జిగా దుర్గరాజు

దేవరుప్పుల: ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల ఇన్‌చార్జిగా కామారెడ్డిగూడానికి చెందిన పడమటింటి దుర్గరాజును నియమించినట్టు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు రెటపంగి సైదులు తెలిపారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ గుండాల మండల ఇంచార్జీగా ఇటికాల మహేష్,అధ్యక్షుడు నత్తి కృష్ణ, జోగు సుదర్శన్, చింత చిరంజీవి, అనిల్, అంజయ్య, పరుశరాములు,దిలీప్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వృత్తి నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం

బి. శైలజ, కేజీబీవీ ప్రత్యేకాధికారి



తొర్రూరు రూరల్: కస్తూర్బా విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తున్నామని తొర్రూరు కేజీబీవీ ప్రత్యేకాధికారి బి. శైలజ సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?

జవాబు: పది వార్షిక పరీక్షల దృష్ట్యా ఉదయం 5 గంటల నుండి 7, సాయంత్రం 5గంటల నుంచి 6వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేశారా?

జవాబు: విద్యార్థినులకు తాజాగా 40 దుప్పట్లు పంపిణీ చేశాం.

ప్రశ్న: పాఠశాలలో ఎంతమంది విద్యార్థులున్నారు?

జవాబు: పాఠశాలలో 194 మంది బాలికలు ఉన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన సాగుతుంది.

క్యాలెండర్ల ఆవిష్కరణ

తొర్రూరు: ఈ ప్రాంత నిరుపేద గౌడ కులస్తులను ఆదుకుంటూ, నిరంతరం ప్రజా సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షుడు శామకూరి ఐలయ్యగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం వద్ద కౌండిన్య సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రావుల యాదగిరి, గునిగంటి శ్రీనివాస్, ప్రతినిధులు బందారపు శ్రీను, మొగుళ్ళ అశోక్, పెరుమాండ్ల రమేష్, నిమ్మల వెంకన్న, వెంకన్న, ముత్తిలింగం, రమేష్, రవీంద్రనాథ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జినుగ పురుషోత్తంరెడ్డి, జంజిరాల నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో వేణుమాధవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శోభరాణి, సోమిరెడ్డి, శ్రీను, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



తొర్రూరులో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి

కొడకండ్ల: నిరుపేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందున ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని ఎంఈఓ పోలాస వీరేశలింగం, సర్పంచ్ జక్కుల విజయమ్మలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం జిల్లా కార్యదర్శి మొయిజుద్దీన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పత్తి వెంకటాద్రి, వరకుమార్, సైదులు, నరేష్, కోటేశ్వర్, ధనలక్ష్మీ, శారద, రాణి, స్వప్న, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి టౌన్: టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బుస్సారి రఘుమాజీ క్యాలెండర్, వాల్ సిక్లర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి గద్దం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వీరమళ్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, నాయకులు నరేష్, రమేష్, మమత, రాములు, రమేష్, మధు, వేణుగోపాలచారి, బ్రహ్మాచారి, సరస్వతి, జయరాణి, వెంకటేశ్వర్లు, రాజు, రవి ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవంగర: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి పీఆర్‌టీయూ టీఎస్ 2018 నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట్ల వెంకన్న, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు.



అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు



స్టేషన్‌ఘన్‌పూర్: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇష్టారాజ్యంగా పనులు చేస్తుండగా జాతీయరహదారి వెంట డ్రెయినేజీల్లో వ్యర్థ పదార్థాలు నిండి అస్తవ్యస్థంగా మారాయి. దాంతో ఎక్కడికక్కడ బ్లాక్ అయి ఇళ్ల ముందు నీరు నిలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402

రోడ్డు నిర్మించేదెప్పుడో?

- మూడేళ్లుగా జాప్యం..
- శిలాఫలకానికే పరిమితమైన కుర్చపల్లి– ఇప్పగూడెం రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న అధికారులు

రఘునాథపలి: కుర్చపల్లి– ఇప్పగూడెం రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడంతో రాక పోకలకు ఇబ్బందులు తీరినట్లేనని భావించిన ప్రజలకు మూడేళ్లు కావస్తున్నా బీటీ రోడ్డు పనుల ఊసేలేక పోవడంతో ఉసూరుమంటున్నారు. గుంతల రహదారిపై ప్రయాణం చేయలేక నిత్యం నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని కుర్చపల్లి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం వరకు బీటీ రోడ్డు సౌకర్యం లేక ప్రజల కష్టాల మేరకు ప్రభుత్వం సీఆర్ఆర్‌లో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. 20 జనవరి 2015న 1.20 కోట్ల బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిప్యూటీ సీఎం హోదాలో శంకుస్థాపన చేశారు. మూడేళ్లు గడిచినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. టెండర్, అగ్రిమెంట్ పూర్తయినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ప్రారంభం కావడం లేదు. బీటీ రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే రాజయ్య రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కుర్చపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



బీటీకి నోచకోని కుర్చపల్లి- ఇప్పగూడెం రోడ్డు

అధికారులు పట్టించుకోవాలి



మూడేళ్లుగా బీటీ రోడ్డు పనులు ప్రారంభానికి నోచు కోవడం లేదు. అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. బీటీ రోడ్డు పనుల నిర్మాణం కోసం పలు మార్లు అధికారులను కోరినా పెడచెవిన పెడుతున్నారు. గుంతలమయమైన మట్టి రోడ్డుపై ప్రయాణం చేయడం చాలా ఇబ్బందికరంగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించాలి.

- వజ్రోజు నర్సింహాచారి, కుర్చపల్లి

కాంట్రాక్టర్‌కు నోటీసులిచ్చాం



పనులు చేపట్టిన సాయిదత్త కన్సల్‌టెంట్ వారు బీటీ రోడ్డు నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో ఆరు కల్వర్టుల నిర్మాణం చేపట్టి వదిలేశారు. కాంట్రాక్టర్ జాప్యంపై ఇప్పటికే పలు నోటీసులతో పాటు ఉన్నతాధికారులకు సమస్య వివరించాం. నిధుల కొరత కూడా జాప్యానికి ప్రధాన కారణమవుతుంది. ఈ నెలలో పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకుంటాం.

- రామలింగాచారి, పీఆర్ ఏఈ

న్యూస్ బాక్స్

చిల్పూరు ఆలయంలో ఏసీపీ పూజలు

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరు శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం ముక్కోటి ఏకాదశిని పురష్కరించుకుని ఏసీపీ వెంకటేశ్వర బాబు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి శ్రవన్‌కుమారాచార్యులు, రంగాచార్యులు, లలితప్రసాద్, రవీందర్‌శర్మ, భరత్‌ల వేదమంత్రాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ చెరుకు జయశంకర్, చైర్మన్ మూల నాగరాజుగౌడ్, స్థానిక ఎస్‌ఐ కరుణాకర్, తదితరులు ఉన్నారు.



పూజల్లో పాల్గొన్న ఏసీపీ దంపతులు

నేడు టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోకల శివకుమార్ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతాంగానికి 24 గంటల విద్యుత్ అందజేయడం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు క్షీరాభిషేకం చేయనున్నట్లు మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కాగలరని ఆయన కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చయ్య, మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాలోతు నర్సింహ్మా, బుగ్గయ్య, వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు

చిల్పూరు: మొదటి విడత భూప్రక్షాలనలో భాగంగా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే రెండో విడుత గ్రామ సభలని ఆర్డీఓ రమేశ్ అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో మంగళవారం తహసీల్దార్ గంగాభవాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూప్రక్షాలన కార్యక్రమం ఇటీవల 90 రోజులు పాటు అన్ని గ్రామాల్లో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా చిల్పూరు మండలంలో 33,486 సర్వే నంబర్లు ఉండగా 38,339 ఎకరాల విస్తీర్ణం భూమి ఉందన్నారు. భూసర్వే ద్వారా 10,500ల రికార్డుల సవరణలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీటీ వనం క్రిష్ణవేణి, ఆర్ఐ సురేశ్, సీనియర్ రైతు ఎడవెల్లి మాధవరెడ్డి,చిన్నపెండ్యాల సర్పంచ్ సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌జనగాం యాదగిరి, టీఆర్ఎస్ మండల,యూత్ అధ్యక్షులు రంజిత్‌రెడ్డి, బబ్బుల వంశీ, వీఆర్ఓలు కుమారస్వామి, సంపత్, మల్లేశం, పూర్ణిమ, ప్రేమ్‌సాగర్‌లు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెండో విడుతగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. గ్రామసభల్లో భాగంగా మండలంలోని తాటికొండ, కొత్తపల్లి, నమిలిగొండ, తానేదార్‌పల్లి, సముద్రాల, విశ్వనాథపురం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి, తాటికొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. గ్రామసభలో కొత్తపల్లి సర్పంచ్ బూరు నరేందర్, ఉపసర్పంచ్ రాజయ్య, తాటికొండ సర్పంచ్ సానాది సంధ్యరాజు, వీఆర్ఓలు బుస్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ

స్థల పరిశీలన

స్టేషన్‌ఘన్‌పూర్: మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరను పురస్కరించుకుని జాతీయ రహదారి 163లో ఘన్‌పూర్ శివారులో ఉన్న బొంగుల వాగు వద్ద డైవర్షన్ రోడ్డు ఏర్పాటు కోసం ఘన్‌పూర్ సీఐ రావుల నరేందర్‌తో కలిసి ఆర్డీఓ ఎల్.రమేష్ మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు డైవర్షన్ రోడ్డు ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు తదితర విషయాలను ఎల్అండ్‌టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో డైవర్షన్ రోడ్డు పనులను ప్రారంభించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయన వెంట సీఐ రావుల నరేందర్, ఎల్అండ్‌టీ మేనేజర్లు ఐఎస్ రెడ్డి, యోగానంద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పదోన్నతి పొందిన ఎస్సైకి సన్మానం



సన్మానం చేస్తున్న మిల్లర్లు

చిల్పూరు: చిల్పూరు మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సీఐగా ప్రమోషన్‌పై వెళ్తున్న కరుణాకర్‌ను మంగళవారం రైస్‌మిల్లర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైస్ మిల్లర్లు ఏడవెళ్లి మాధవరెడ్డి, దొడ్డ ఈశ్వరయ్య, అంచూరిలక్ష్మినారామణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ మూల నాగరాజు, మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, నారగోని రాజు, మేడ్చల్ రమేశ్, చొప్పరి రవి, బిల్ల రాజిరెడ్డి, మాచర్ల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

సబ్సిడీపై జింక్ సల్ఫేట్

రఘునాథపల్లి: సబ్సిడీపై జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారిని హుమేరానౌసిన్ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దుక్కిలో జింక్ సల్ఫేట్ వాడుకతో పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందన్నారు.



గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 02న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 08న గ్రామీణ ప్రాంతాల వారికి 10వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 02న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 08న గ్రామీణ ప్రాంతాల వారికి 10న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

రూ.23 లక్షల నిధులకు ప్రతిపాదనలు

లింగాలఘణపురం: మండలంలో ఈజీఎస్, మండల పరిషత్ జనరల్ ఫండ్ నిధులు రూ.23 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు ప్రతిపాదనలు అందజేశారు. ఎంపీపీ బోయిని శిరీష అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఒక్కొక్క ఎంపీటీసీ రూ.2లక్షల నిధులకు సంబంధించి ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు ఇచ్చారు.

గాంధీ విగ్రహాన్ని పట్టించుకునేది ఎవరో?

చిల్పూరు: డివిజన్ కేంద్రంలోని పాతబస్‌స్టాండ్ ప్రస్తుత గాంధీ చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహానికి ఒకచేయి విరిగి ఉన్నప్పటికి ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి విగ్రహానికి చేయి ఏర్పాటు చేయించాలని స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు కోరుతున్నారు.



మార్కెట్ వైస్ చైర్మన్‌కు పితృవియోగం

చిల్పూరు: ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భూక్య రమేష్‌నాయక్ తండ్రి దేమ్‌సింగ్(69) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామమైన చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల పంచాయతీ పరిధిలోని గేమ్యాతండాలో మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల పార్టీ, యూత్ అధ్యక్షులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, బబ్బుల వంశీ, పాగాల సంపత్‌రెడ్డి, మారపాక రవి, గ్రామశాఖ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, గజ్జెల్లి దామోదర్, ఇల్లందుల సుదర్శన్, ఈఎన్ స్వామి, గడ్డమీది వెంకటస్వామి, గడ్డమీది సురేష్, టి.ప్రవీణ్‌కుమార్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

అవినీతి రహిత సమాజానికి పాటుపడాలి

రఘునాథపల్లి: అవినీతి రహిత సమాజాభివృద్ధికి ప్రజలు పాటుపడాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన సిటిజన్ ఫోరం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అవినీతి రహిత సమాజం కోసం ఏర్పడిన సిటిజన్ ఫోరం మండలంలో జరిగే అక్రమాలపై నిఘా పెట్టి పూర్తిగా ని వారించాలన్నారు. అవినీతిపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునేలా ప్రజ లను చైతన్య వంతులుగా చేయాలన్నారు. రాజకీయ నాయకుల అవినీతి పెచ్చిమీరుతుండడంతోనే అభివృద్ధి ముందుకు సాగడం లేదని చెప్పారు. కార్యక్రమంలో మర్కాల యాదిరెడ్డి, మొగుళపెల్లి సంతోష్‌కుమార్, మినుముల వెంకట్‌రెడ్డి, శాగ శ్రీనివాస్, దుబ్బాక పరుశరాములు, గంద్ర శ్రీకాంత్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎండీ రఫీ, బషీరుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకు జవాబు దారీగా ఉండాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

జఫర్‌గఢ్: ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండేలా సమర్ధవంతంగా పని చేయలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ గుజ్జరి స్వరూప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. తొలుత వ్యవసాయ శాఖ, మరుగుదొడ్లు, మిషన్‌భగీరత, విద్యుత్ తదితర అంశాలపై సభలో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టడంలో సేవా దృక్పథాన్ని పాటించాలన్నారు. అప్పుడే ప్రజల్లో వారికి మంచి పేరు లభిస్తుందన్నారు. దేశంలోనే ఏక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలిపారన్నారు. అనేక ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జఫర్‌గఢ్‌లో నూతనంగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. వెల్పుగొండ లక్ష్మినర్సింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కాగా 24 గంటల విద్యుత్‌పై ఏఈ విజయ్‌కుమార్ మాట్లాడుతుండగా సాగరం సర్పంచ్ వట్టి ఇన్నారెడ్డి జోక్యం చేసుకొని వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు కరెంటు అవసరం లేదని 12 గంటలు ఇస్తే సరిపోతుందని చెప్పడంతో పాటు దీనిపై సభలో తీర్మాణం చేయాల్సిందిగా పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే రాజయ్య వెంటనే స్పందించి 24 గంటల కరెంటుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఆటోమెటిక్ స్టాటర్లు తొలిగించినట్లయితే అవసరం ఉన్నప్పుడే కరెంటును వాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీడీఓ రవీందర్, తహసీల్దార్ మనోహరచారితో పాటు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా తమ్మడపల్లి (ఐ) గ్రామంలో 10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు.

క్రీడాకారుడు వందమంది కలెక్టర్లతో సమానం

ఒక గొప్ప క్రీడాకారుడు వందమంది కలెక్టర్లతో సమానమని దేశంలో అలాంటి గుర్తింపు క్రీడాకారులకు మాత్రమే ఉందని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేటలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి కబడ్డి క్రీడా పోటీలను ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో క్రీడలు, క్రీడాకారులకు మంచి గుర్తింపు ఉందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకరులకు ప్రభుత్వం భారీ పారితోషాకాన్ని అందిస్తూ ప్రోత్సహించడం జరుగుతున్నదన్నారు. ఇందుకు ఉదాహరణ ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన అసియా పోటీల్లో రెండో విజేతగా నిలిచిన సింధూజకు సీఎం కేసీఆర్ రీ పారితోషాకాన్ని అందించి ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ఎంపీపీ గుజ్జరి స్వరూప, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సర్పంచ్ మంద రాజయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మల్లం శ్రీనివాస్, చాడ ప్రవీణ్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొడారి కనకయ్య, ఎంపీడీఓ రవీందర్‌తో తదితరులు ఉన్నారు.



మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

ఫతేషాపూర్ భజన మండలి సంకీర్తనలు

రఘునాథపల్లి: రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలంలోని హనుమద్దాసుపల్లిలో హైదరాబాద్ భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంకీర్తనలో మండలంలోని ఫతేషాపూర్ శ్రీఅభయాంజనేయ స్వామి భజన మండలి బృందం మంగళవారం పాల్గొని చక్కటి భజనలతో ప్రశంసలు పొందారు. శ్రీ అభయాంజనేయస్వామి భజన మండలి అధ్యక్షుడు హింగె మైసారావు సారధ్యంలో బృందం నగర సంకీర్తలు చేసి అభినందనలు అందుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు పేర్వారం రవీందర్, ఇందిర, అరుణ, మదురబాయి, యాకమ్మ, సరిత, రమాదేవి, పుష్పమ్మ, పద్మ, ఉపేంద్ర, యాదగిరి, ఎండీ పాషా, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మండల రిసోర్స్ కేంద్రంలో మంగళవారం ఎంఈఓ చంద్రారెడ్డి టీపీటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ కార్యవర్గ సభ్యులు వై.సత్యనారాయణ, రాజాహన్మంతారెడ్డి, వెంకటరాజయ్య, శ్రీహరి, నర్సింహ్మారావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు టీపీటీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఎస్ వి గంగాధర్‌రావు, ఎంఈఓ జయసాగర్, భాస్కర్, నాయకులు సారయ్య, సురేష్, వినయ్‌కృష్ణారెడ్డి, రాంమోహన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఫొటోలతో..

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల ఎస్సీబీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థుల ఫొటోలతో రూపొందించిన 2018 క్యాలెండర్లను సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య ఆవిష్కరించారు. సమావేశంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం బ్యూలాబెట్రిన్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, ఎంపీటీసీ సంపత్, ఉప సర్పంచ్ గుంపుల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శోభారాణి, అలీ, సుజాత, ఇన్నారెడ్డి, పద్మ, శ్రీదేవిలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సరం- 2018 క్యాలెండర్లను సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.పరిపూర్ణచారి, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ఎంఈఓ లక్ష్మయ్య, టీఎస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సీనువిద్యానంద్, కె.సంపత్‌కుమార్, నాయకులు హున్యానాయక్, రామ్మోహన్‌రెడ్డి, సత్యప్రకాష్, తిరుపతిరెడ్డి,న అరుణకుమారి, సునీత, భారతి, ఉమాదేవి, రోజామేరి పాల్గొన్నారు.

రసాభాసగా చైర్మన్ ఎన్నిక..

- అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం
- వేర్వేరుగా చైర్మన్లను ఎన్నుకున్న ఇరువర్గాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ ఎన్నిక కోసం జాతర గద్దెల ప్రాంగణం వద్ద మంగళవారం నిర్వహించిన సమావేశం రసాభాసాగా మారింది. చైర్మన్ ఎన్నిక కోసం ఈనెల 2న సమావేశం ఏర్పాటు చేయాలని వారం రోజుల క్రితం వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, అక్కపెల్లిగూడెం, బోయినిగూడెం గ్రామాలకు చెందిన అధికార, ప్రతిపక్ష నాయకులు, వివిధ కులసంఘాల పెద్దలు మంగళవారం మధ్యాహ్నం జాతర ప్రాంగణం వద్ద సమావేశమయ్యారు. జాతర కమిటీ గౌరవ అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, సర్పంచ్ తాటికాయల పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు ఎన్నకూస రాంనర్సయ్య, తోట లత, ఉపసర్పంచ్ చట్ల యాకయ్య తదితర గ్రామపెద్దల సమక్షంలో జరిగిన ఎన్నికలో మొదట జాతర కమిటీ చైర్మన్ కోసం ఐదుగురు పోటీలో ఉండగా చివరకు ఇద్దరు బరిలో నిలిచారు.

ఇరువర్గాల వాగ్వాదం..

ప్రతిపక్ష కాంగ్రెస్, సీపీఎం, బీజేపీ, టీడీపీ తదితర పార్టీల నుంచి గతంతో జాతర కోసం విరాళం ఇచ్చి, అభివృద్ధికి పాటుపడినబీసీ సామాజిక వర్గానికి చెందిన శివరాత్రి సారంగం బరిలో నిలవగా.. టీఆర్‌ఎస్ పార్టీ తరుపున ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కోమటిగూడెం సర్పంచ్ కొంకటి రమేష్ పోటీ చేశారు.అయితే కమిటీ చైర్మన్ ఎన్నిక ఓ పట్టాన ముగియకపోవడం, అధికార, ప్రతిపక్ష వర్గాలు గట్టి పట్టుతో ఉండటంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒక దశలో తీవ్రస్థాయిలో వాగ్వివాదం కాగా కాసేపు సమావేశం వాయిదా పడింది. ఇరువర్గాల మధ్య సఖ్యత కుదరకపోవడంతో వచ్చే ఆదివారానికి ఎన్నికను వాయిదా వేయాలని అధికార పార్టీ నాయకులు అనడంతో ప్రతిపక్ష పార్టీల వారు ససేమిరా అన్నారు. దాంతో ఇరువర్గాల వారు ఎవరికి వారే తాము బలపర్చిన వ్యక్తులను చైర్మన్‌లుగా ప్రకటించారు.

ప్రతిపక్షాల తరపున శివరాత్రి సారంగం..

కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్షాల తరపున మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి సారంగంను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సారంగం మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, గతంలో జాతర అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

అధికార పార్టీ నుంచి రమేష్..

అధికార టీఆర్‌ఎస్ పార్టీ నుంచి కోమటిగూడెం గ్రామానికి చెందిన కొంకటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ నాయకుడు తోట వెంకన్న తెలిపారు. ప్రతిపక్ష పార్టీల వారు ఉద్దేశపూర్వకంగా కమిటీ చైర్మన్ ఎన్నికను రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, పూర్తి స్థాయి కమిటీని త్వరలో ఎన్నుకుంటామని, ఈ మేరకు అన్ని కులసంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.


సమావేశంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం

బుధవారం । జనవరి । 3 । 2018 సాక్షి



'యమ'జీఎం

ఉన్నదంటే ఉన్నది..!

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందడం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరసిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్ల పాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేక పోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.


తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగా ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం వద్దు

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద పాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్‌ఓతో మాట్లాడారు.

ఆర్‌అండ్‌బీ పనులపై..

ఆర్‌అండ్‌బీ పనులలపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిషయంపై కలెక్టర్ డీఎఫ్‌ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ ఫారెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్‌ఓ తెలిపారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి వచ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ప్యాచ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్టర్‌పై అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క ఆర్చీ వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులతో చర్చించారు.

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చేయాలి

2018 జాతర అనంతరం పలు అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు బ్లూ బుక్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్ జాతరలో పనులపై అధికారులు తమ ఆలోచనల మేరకు ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ప్రతి శాఖ పనికి సంబంధించిన ఫొటోలను కూడా తీయాలని వివరించారు. బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్‌ఓ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎంహెచ్‌ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

ఎస్ఎస్‌తాడ్వాయి: జాతరలో పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ మురళి మంగళవారం పరిశీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని మేడారం వరకు అటవీశాఖ, పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ స్థలాలను వారు సందర్శించారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ స్థానిక అధికారులకు తగిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.

మేడారం కళకళ

ఎస్ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.


ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు


స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్


సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్




నిర్మాణమవుతున్న ఆర్చీ

మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం



మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్ఓఎఫ్ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..

మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.




వస్తువులను సేకరిస్తున్న అధికారులు


పప్పు దినుసులు దంచుకునే రోలు




ఇప్పపువ్వు బుట్ట


కొడవలి


వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు


రోకళ్లు

డోలు


దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష


భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం